# వైద్యులకు సన్మానం



**ములుగు, జులై 01 (తీన్మార్ న్యూస్):**

శనివారం ములుగు జిల్లా కేంద్రంలోని ప్రాంతీయ వైద్యశాల యందు సీతక్క సూచనల మేరకు ములుగు మండల అధ్యక్షులు ఎండి. చాంద్ పాషా ఆధ్వర్యంలో అంతర్జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భముగా వైద్యులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయగా అట్టి సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కిసాన్ కాంగ్రెస్ ములుగు జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్ విచ్చేసి దేవుడు జన్మనిస్తే వైద్యులు పునర్జన్మ ఇస్తారని, అందుకే వైద్యులు అందరూ దేవుడితో సమానం అని, ప్రాంతీయ వైద్యశాల సూపరిండెంట్ డా. జగదీష్ తో పాటుగా వైద్యులందరిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ ఒక వ్యక్తి యొక్క ప్రాణాన్ని నిలిపే శక్తి వైద్యుడికి మాత్రమే ఉంటుందని, దేవుడు జన్మనిస్తే వైద్యులు పునర్జన్మను ఇస్తారని, వైద్యులందరూ దేవుడితో సమానం అని అన్నారు. కరోనా సమయంలో కరోనా వైరస్ ప్రాణాంతకమని తెలిసిన కూడా ప్రాణాల్ని సైతం లెక్క చేయకుండా కరోనా రోగులకు వైద్యాన్ని అందించి ఎంతో మంది ప్రాణాల్ని నిలిపిన మహనీయులు వైద్యులు అని, వారి సేవ అనిర్వచనీయం, అద్భుతం అని అన్నారు. ప్రతి రోగిని ప్రేమతో చూసుకుంటూ, శస్త్ర చికిత్సను అందిస్తూ మనుషుల ప్రాణాలు కాపాడిన వైద్యులు మనుషుల్లో దేవుడిలాంటివారని, ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి ప్రజల ప్రాణాలను కాపాడుతున్న వైద్యుల ఋణం తీర్చుకోలేనిది అని, వైద్యులందరికీ అంతర్జాతీయ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ వారిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవిచందర్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్, మత్స్యశాఖ జిల్లా అధ్యక్షులు కంబాల రవి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రచార కార్యదర్శి నూనేటి శ్యామ్, జిల్లా నాయకులు శంకర్, జక్కుల రేవంత్ యాదవ్, ఎస్.సి. సెల్ మండల అధ్యక్షులు మట్టేవాడ తిరుపతి, ములుగు పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్లావుల అశోక్, మర్రి రాజు, బోడ రఘు, ఓడ రాజు, రాజు, ఓరుగంటి అనిల్, సుధాకర్, యుగెందర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా గ్రూప్ ఫోర్ పరీక్షలు

- జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య



**జనగామ, జులై 01 (తీన్మార్ న్యూస్) :**

శనివారం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహించబడిన గ్రూప్ ఫోర్ పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా జరిగాయాయి. జనగామ పట్టణంలోని ఎస్పిఆర్ స్కూల్, ఆర్ఎంఎం కాలేజీలలో జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు. జిల్లాలో (29) సెంటర్లకు (29) మంది ప్రత్యేక అధికారులు, (8) రూట్ అధికారులను నియమించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించి ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య మాట్లాడుతూ మొత్తం పదివేల ఆరువందల యాభై నాలుగు మంది విద్యార్థులకు గాను 8957 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని 1697 మంది గైహాజరైనట్లు జిల్లా వ్యాప్తంగా 84. 07% విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు ఆయన తెలిపారు.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వాణి దంపతులు



**వరంగల్, జూలై, 01(తీన్మార్ న్యూస్):**

శ్రీ భద్రకాళి శాఖంబరి మహోత్సవాల్లో బాగంగా భద్రకాళీ అమ్మవారిని ఈ రోజు ఉదయం ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వాణి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశిస్సులతో నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర ప్రజలు బాగుండాలని అన్ని రంగాల్లో నియోజకవర్గం అభివృద్ధి చెందాలని ప్రజలంతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నట్టు ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు.

# యార సతీష్ కృషితో బిరన్న గుడికి గుర్తింపు

- బీరన్న గుడికి దేవాదాయ శాఖ గ్రీన్ సిగ్నల్
- ఆలయ నిర్మాణానికి 10 లక్షలు మంజూరు
- హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

**ములుగు, జులై 01 (తీన్మార్ న్యూస్) :**

ములుగు మండలంలోని అబ్బాపూర్ గ్రామంలో ఉన్న బీరన్న గుడి నిర్మాణానికి దేవాదాయ శాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అబ్బాపూర్ గ్రామంలోని శ్రీరాములపల్లికి చెందిన యార సతీష్ కృషితో దేవాదాయ శాఖ అధికారులు 10 లక్షల రూపాయల నిధులను బీరన్న గుడి నిర్మాణానికి మంజూరు చేశారు. ముఖ్యంగా గ్రామంలో పురాతన కాలం నుంచి చెట్టు కిందనే బీరన్న గుడి ఉండేది. వారి ఆచార సాంప్రదాయ పద్ధతులతో పూజలు నిర్వహించి దేవుడిని కొలిచేవారు. అయితే అదే గ్రామానికి చెందిన యార సతీష్ కుల పెద్ద మనుషులను, గ్రామంలో అందరితో సంప్రదింపులు జరిపి ఎలాగైనా బీరన్న గుడి నిర్మాణం అయ్యేలా సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అందరూ కలిసి నిర్ణయించుకున్నారు. దీంతో కుల పెద్ద మనుషుల సహకారంతో యర సతీష్ దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ దృష్టికి 2018లో తీసుకెళ్లి వాస్తవ పరిస్థితులను వివరించారు. అప్పటి నుంచి ఒక పట్టుదల, స్వయం కృషితో అనేక సార్లు దేవాదాయ అధికారులను కలుస్తూ నిధులు మంజూరు చేసేందుకు అనునిత్యం కృషి చేశాడు. దీంతో వాస్తవ అంశాలను పరిశీలించిన దేవాదాయ శాఖ అధికారులు బిరాన్న గుడి నిర్మాణానికి కెట్టకెలకు నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. యార సతీష్ పట్టుదలతో పట్టు విడవని విక్రమార్కుడిలా నిత్యం అధికారులను కలిసి గుడి నిర్మాణానికి ప్రత్యేకంగా కృషి చేశాడు. దీంతో గ్రామంలోని ప్రజలు కుల పెద్ద మనుషులు హర్షం వ్యక్తం చేస్తూ యార సతీష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## రిజిస్ట్రేషన్లు ప్రారంభించిన డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్, జిల్లా రిజిస్ట్రార్





- కలెక్టర్ భవేశ్ మిశ్రా చేతుల మీదుగా రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేత

**భూపాలపల్లి,జులై 01 (తీన్మార్ న్యూస్):**

భూపాలపల్లి జిల్లాలో రిజిస్ట్రేషన్ సేవలు ప్రారంభమయ్యాయి. కలెక్టరేట్ లో శనివారం నూతన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో డిప్యూటీ ఇన్స్ స్పెక్టర్ సైదిరెడ్డి, జిల్లా రిజిస్ట్రార్ హారికొట్ల రవి ఆధ్వర్యంలో సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ తో రిజిస్ట్రేషన్స్ ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా చేతుల మీదుగా రిజిస్ట్రేషన్ దస్తావేజులతో పాటు మొక్కలను రిజిస్ట్రేషన్ దారులకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లా వాసులకు అందుబాటులో రిజిస్ట్రేషన్ సేవలు అందనున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ దివాకర,సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్, కార్యాలయ సిబ్బంది, రిజిస్ట్రేషన్ దారులు తదితరులు ఉన్నారు.

# శ్రీనిధికి ప్రభుత్వ అధికారి లేనట్టేనా..

**హన్మకొండ జిల్లా, జూలై 01(తీన్మార్ న్యూస్):**

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ బక్క జడ్సన్ మాట్లాడుతూ స్రీనిధికి ఐ.ఏ.ఎస్ అధికారిని నియమించాకుండా ఏ జీఓ. ప్రకారం విధుల్లో కొనసాగుతున్న విద్యాసాగర్ రెడ్డి.. లక్షల్లో జీతం తనకు తానే నిర్ణయించుకొని కాజేస్తున్న వైనం అతగాడిని విధుల్లో నుంచి తొలగించి స్రీనిధిలో జరిగిన అక్రమాలపై ఎన్ఫోర్స్మెంట్వ్ డైరెక్టర్ విచారణ చేపట్టాలని ఫిర్యాదు.. మరీ ముఖ్యంగా నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన మహిళలకు అవసరానికి సరిపడా డబ్బులు లేక చాలా ఇబ్బందులు పడుతుంటారు. అలాంటి వారు విధిలేని పరిస్థితుల్లో అధిక వడ్డీలకు అప్పులు తీసుకుని జీవనం గడుపుతుంటారు. తీరా వడ్డీలతో కలిపి అప్పులు తీర్చడానికి నానా యాతన పడుతుంటారు. ఒక్కోసారి అప్పులిచ్చిన వారు పెట్టె టార్చర్ భరించలేక ఆత్మహత్యలు చేసుకున్న ఉదంతాలు కూడా అనేకం చూశాం. ఇలాంటి విపత్కర పరిస్థితుల నుంచి మహిళలకు రక్షణ కల్పించి ఆర్థికంగా వారికి స్వావలంబన చేకూర్చే దిశగా తెలంగాణా కాంగ్రెస్ ప్రభుత్వం అద్భుతమైన సెర్ప్ ను కెసిఆర్ స్త్రీనిధ పథక%శీ% పేరు మార్పు అయితే ఈ పథకానికి చెదలుపెట్టి, మహిళలకు ఉపయోగపడకపోవడం కాకుండా వారి జీవన విధానంలో అనేకానేక సమస్యలను తెచ్చిపెడుతోంది స్త్రీనిధ సమాఖ్యకు చీడపురుగులా మంత్రి ఎర్రబెల్లి దాపూరించ్చిందు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మైక్రో ఫైనాన్స్ సంస్థల అరాచకాలకు అడ్డుకట్ట వేసి, మహిళలు వారి భారిన పడకుండా కాపాడేందుకు సెర్ప్ సంస్థకు అనుబంధంగా 2011 లో స్రీనిధి సంస్థను తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసింది మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు వడ్డీలేని రుణాలు మంజూరు చేస్తూ, సబ్సిడీ రుణాలు ఇస్తోంది తొలుత రుణాలు పొందిన మహిళా సంఘాలు క్రమం తప్పకుండా తిరిగి బ్యాంకులకు చెల్లిస్తే ఆ సంఘాల వారు కట్టిన వడ్డీ డబ్బులను ప్రభుత్వమే భరిస్తూ రియంబర్స్ మెంట్ కింద మంజూరు చేస్తుంది. ప్రభుత్వం మహిళలు ఆర్థికంగా తమ కాళ్ళమీద తాము నిలబడేందుకు ఏర్పాటు చేసిన శ్రీనిధి సంస్థను కొందరు రిటైర్డ్ ఉద్యోగులు తమ స్వార్ధ ప్రయోజనాలకోసం వాడుకుంటూ అందిన కాడికి దండుకోవడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది శ్రీనిధి సమాఖ్యలో విద్యా సాగర్ రెడ్డి తాను చెప్పిందే వేదం ఉద్యోగస్తులకు ఇచ్చిందే జీతం అనే విధంగా తయారయింది. సీనియర్లకు తక్కువ వేతనం జూనియర్లకు ఎక్కువ వేతనాలు ఇస్తూ విద్యా సాగర్ రెడ్డి తన మార్క్ ద్వంద నీతిని ప్రదర్శిస్తున్నాడు. స్రీనిధిలో జరుగుతున్న అవకతవకలపై ప్రభుత్వ నిఘా కొరవడడం తో 5400 కోట్ల రూపాయల నిధులు ఉన్న సంస్థని తన కబంధ హస్తాల్లో పెట్టుకొని భారీ అవకతవకలకు పాల్పడినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వడ్డించే వాడు తన వాడైతే కూర్చున్న చోటుకి ఆహార పదార్థాలు కదలి వస్తాయనే నానుడిని విద్యాసాగర్ రెడ్డి అక్షరాల అమలు చేస్తూ తనకి నచ్చిన వ్యక్తికి నచ్చినట్లు గా వేతనాలు ఇస్తుండటం వెనుకాల భారీ ప్రణాళిక దాగుందనే ప్రచారం సర్వత్రా వ్యక్తమవుతోంది. స్రీ నిధిలో ఉద్యోగస్తులకు ఇస్తున్న వేతనాలను గమనించిన జాతీయ బిసి కమిషన్ సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం వేతనాలు చెల్లించాలని సిఫార్సు చేసిన ఆదేశాలను విద్యా సాగర్ రెడ్డి కనీసం పరిగణలోకి తీసుకోక పోవడం ఆయన చట్టాలకు ఇస్తున్న గౌరవం ఏంటో తెలియజేస్తుంది. హన్మకొండ జిల్లాలోని మంత్రి ఎర్రబెల్లి నియోజకవర్గంలోనే అత్యధిక కార్యక్రమాలు చేస్తూ ఎర్రబెల్లి ఓఎస్డీ అండ దండలతో అక్రమాలకు తెరలేపినట్లు సమాచారం ఎన్నికలప్పుడు ఒక్క హుజురాబాద్ లోనే వడ్డీ లేని రుణాలు ఇచ్చారు. కెసిఆర్ ఎక్కడ అవసరం ఉంటే అక్కడ ఈ పథకాన్ని వాడు కున్నాడు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధులను సైతం తనకు ఇష్ట మొచ్చినట్లుగా ఖర్చులు చేస్తూ చేసిన ఖర్చుల కంటే అధిక బిల్లులు పెట్టుకొని కాజేస్తున్నట్లు స్రీ నిధి సంస్థ ఉద్యోగస్తులు సైతం చర్చించుకోవడం ఆ సంస్థలో జరుగుతున్న అవినీతికి అద్దం పడుతుంది. ఏ జీఓ. ప్రకారం విద్యాసాగర్ రెడ్డి విధుల్లో కొనసాగుతూ తనకు తానే లక్షల్లో జీతాలు నిర్ణయించుకొని కాజేస్తున్నడంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. స్రీనిధి సంస్థకి ఐ.ఏ.ఎస్. అధికారిని నియమించి విద్యాసాగర్ రెడ్డి విధుల్లో చేసిన అవినీతి అక్రమాలపై ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ విచారణ చెయ్యాలని కోరారు.



## జులై 6నుండి పంచాయతీ కార్మికుల సమ్మె



**వలిగొండ, జూలై 01(తీన్మార్ న్యూస్):**

వలిగొండ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులు సమావేశమై ఈనెల 6 తారీఖున మొదలయ్యే సమ్మెకు వలిగొండ మండల సూపర్డెంట్ కి సమ్మె నోటీసు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ నాయకులు వడ్డెబోయిన వెంకటేశం మాట్లాడుతూ జూలై 6 తారీకు వరకు గ్రామ పంచాయతీ సిబ్బంది సమస్యలు పరిష్కరించకుంటే రాష్ట్రవ్యాప్తంగా సమ్మెకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మధు, రాజు, ఎల్లంకి స్వామి, రాములు, లలిత, రేణుక, భారతమ్మ, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-4 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్ వైవి గణేష్



**ములుగు, జులై 01 (తీన్మార్ న్యూస్):**

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్పీఎస్సీ) ద్వారా శనివారం ఉదయం, మధ్యాహ్నం జరిగిన గ్రూప్-4 మొదటి, రెండవ సెషన్ పరీక్షా కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ వైవి గణేష్ తనిఖీ చేశారు. శ్రీ అరవింద విద్యా మందిర్, జెడ్ పి హెచ్ ఎస్ గర్ల్స్, ములుగు లలో ఏర్పాటు చేసిన కేంద్రాలను అదనపు కలెక్టర్ సందర్శించి, పరీక్ష నిర్వహణ తీరుతెన్నులను పరిశీలించారు. అభ్యర్థుల హాజరు గురించి ఆరా తీశారు. నిబంధనలకు అనుగుణంగానే నిర్ణీత సమయంలో ప్రశ్నపత్రాలను తెరిచారా.. లేదా.. అన్నది నిర్ధారణ చేసుకున్నారు. పరీక్షా కేంద్రాల్లోని గదులను సందర్శిస్తూ, అభ్యర్థులకు అందుబాటులో ఉంచిన సదుపాయాలను గమనించి ముఖ్య పర్యవేక్షకులకు పలు సూచనలు చేశారు. ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని, టీఎస్పీఎస్సీ నిబంధనలు పక్కాగా అమలయ్యేలా పర్యవేక్షణ జరపాలని పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లులకు అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లాలో 18 సెంటర్ల లో మొదటి సెషన్లో 3988 మంది అభ్యర్థులకు గాను 3373 మంది హాజరు(84.58 శాతం) కాగా 615 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. రెండవ సెషన్లో 3988 మంది అభ్యర్థులకు గాను 3364 మంది హాజరు(84.35 శాతం) కాగా 624 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. జిల్లాలో గ్రూప్-4 పేపర్-1, పేపర్ -2 పరీక్షలు ప్రశాంతంగా జరిగినవని అదనపు కలెక్టర్ తెలిపారు.

## అక్రమంగా ఫీజుల దోపిడీ చేస్తున్న విద్యాసంస్థల మీద పోరాట చేస్తాం

- ఏబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్




**హన్మకొండ, జులై 01 (తీన్మార్ న్యూస్):**

జిల్లాలో విచ్చలవిడిగా ప్రైవేటు విద్యాసంస్థలు అధిక మొత్తంలో దోపిడీ ఫీజుల చేయడాన్ని నిరసిస్తూ స్థానిక డిఇఓ ఆఫీసు ముందు ఏబిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది అనంతరం ఏబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ మాట్లాడుతూ జిల్లాలో విచ్చలవిడిగా ప్రైవేట్ విద్యాసంస్థలు అధిక మొత్తంలో ఫీజుల దోపిడీ చేస్తున్నా కానీ జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రతినిధులు స్పందించకపోవడం చాలా బాధాకరం అని అన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థలు అడ్మిషన్స్ పేరుతో పుస్తకాల పేరుతో టైప్ బెల్ట్ యూనిఫామ్స్ పేరుతో భారీ మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్న కానీ జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించకపోవడం సిగ్గు చెటని అన్నారు. ప్రవేట్ విద్యాసంస్థలు అధిక మొత్తంలో ఫీజుల దోపిడీ చేయడాన్ని సోమవారం రోజున హనుమకొండ కలెక్టరేట్ ముట్టడి చేస్తామని మంద నరేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబిఎస్ఎఫ్ నాయకులు మధు గౌడ్ పవన్ వినయ్ సాయి సురేష్ కిరణ్ చంటి సోమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ని విమర్శించే స్థాయి బిజెపి మండల అధ్యక్షులుకు లేదు

- మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి

**వెంకటాపూర్, జులై 01 (తీన్మార్ న్యూస్) :**



మండల కేంద్రంలో పత్రికా విలేకరుల సమక్షంలో మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి మాట్లాడుతూ గత వారం రోజుల నుండి బిజెపి పార్టీ మండల అధ్యక్షులు అవగాహన లేని మాటలు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ని కించపరుస్తూ విమర్శిస్తున్నారు. అయినా మౌనం వహిస్తూ ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నాం. శనివారం మండల కేంద్రంలో రమణారెడ్డి మాట్లాడుతూ వెంకటాపూర్ మండలంలో జరిగిన అభివృద్ధి గురించి మాట్లాడే హక్కు జవహర్లాలకు లేదు ప్రతి గ్రామంలో సిసి రోడ్లు అభివృద్ధి సంక్షేమ పథకాలు మన ఊరు మనబడి రైతుబంధు రైతు బీమా 24 గంటల కరెంట్ కెసిఆర్ కిట్టు దళిత బంధు షాది ముబారక్ కళ్యాణ లక్ష్మి హనుమంతుడు లేని ఊరు లేదు కేసీఆర్ పథకాలు లేని గ్రామం లేదు ఇటువంటి చౌకబారు మాటలు మాట్లాడు మానుకోవాలని హెచ్చరించారు. దొంగల పార్టీ దొంగల కుటుంబం ఏదో రాబోయే ఎలక్షన్లలోనే తేలుతుందని అన్నారు. పంట నష్టపరిహారం ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగకుండా పారదర్శకంగా కలెక్టర్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఏకైక ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం అని కొనియాడారు. మండలంలోని నల్లగుంట పాపయ్యపల్లి గ్రామంలో మాట్లాడిన మాటలు వెనక్కి తీసుకోవాలని పత్రికా ప్రకటనలో మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి సూచించారు.

# న్యాయవాదులపై దాడులకు ప్రభుత్వానిదే బాధ్యత





- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్

**హైదరాబాద్, జూలై 01(తీన్మార్ న్యూస్):**

న్యాయవాదులపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. ఎల్బీనగర్ లో న్యాయవాదుల రక్షణ చట్టంపై జరిగిన అవగాహన సదస్సుకు ముఖ్యఅతిగా హాజరై మాట్లాడారు. మంథనిలో న్యాయవాదులైన వామన్ రావు దంపతులను పట్టపగలే కొందరు దుండగులు మరణాయుధాలతో నడిరోడ్డుపై హత్య చేసినా హంతకులను శిక్షించడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని అన్నారు. తుంగతుర్తి ఎమ్మెల్యే అవినీతి, అక్రమాలను బయటపెడుతున్నాడనే కక్షతో న్యాయవాది యుగేందర్ పై దాడి జరిగిందని అన్నారు. కేసీఆర్ పాలనలో చట్టబద్ధ పాలన కొనసాగడం లేదన్న ఆయన ముఖ్యమంత్రి ఆటవిక పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. న్యాయవాదులు హత్య గావించబడిన, భౌతిక దాడులకు గురైనా కేసీఆర్ మౌనంగా ఉండడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. న్యాయవాదులకు రక్షణ కల్పించడంలో కేసీఆర్ విఫలమయ్యాడని అన్నారు. బీఎస్పీ అధికారంలోకి వచ్చిన వెంటనే డాక్టర్లకు రక్షణ చట్టం ఉన్నట్లే, న్యాయవాదులకు కూడా ప్రత్యేక రక్షణ చట్టాన్ని తెస్తామని హామీ ఇచ్చారు. 41(ఏ) సిఆర్పీసి చట్టాన్ని పోలీసులు నిర్వీర్యం చేస్తున్నారన్న ఆయన తక్షణమే దాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం న్యాయవాదుల కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకరావాలని డిమాండ్ చేశారు. లేదంటే బీఎస్పీ అధికారంలోకి వచ్చిన వెంటనే న్యాయవాదులపై రాజకీయ నాయకుల ఒత్తిడి లేకుండా ఉండే చట్టాలను తీసుకువస్తామని హామీ ఇచ్చారు. బహుజన రాజ్యంలో యువ న్యాయవాదులకు రూ.5 లక్షల నుంచి 10 లక్షల వరకూ ఆర్థిక సహాయం అందజేస్తామని తెలిపారు.ఆధిపత్య పాలకులు రాజ్యాంగం, చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించడం లేదన్నారు. న్యాయవాదులపై జరుగుతున్న దాడులకు పూర్తి బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు.

## ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం



**మక్తల్, జూలై 01 (తీన్మార్ న్యూస్):**

జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని, తాలూకా గ్రామీణ వైద్య సేవకుల సంఘం ఆధ్వర్యంలో మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న డాక్టర్ పార్వతమ్మ, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ నవీన్ కుమార్ రెడ్డిను తాలూకా గ్రామీణ వైద్య సేవకుల సంఘం జిల్లా విశిష్ట అధ్యక్షులు రుమాళ్ళ సిద్ధిరామేశ్వర్, జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ మాధ్వార్ ఆశప్ప, మక్తల్ మండల అధ్యక్షులు కర్ని చక్రధర్, శాలువలతో, ఘనంగా సన్మానించి, డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా విశిష్ట అధ్యక్షులు రుమాళ్ళ సిద్దిరామేశ్వర్, మాట్లాడుతూ 1991 జులై 1న దేశమంతట వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొని వైద్యులను గౌరవించడం మన సాంప్రదాయమని, 1882 జులై 1న పశ్చిమ బెంగాల్లో జన్మించిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్, జన్మదినమైన జులై 1న డాక్టర్స్ డే జరుపుకుంటాం. డాక్టర్ భిధాన్ చంద్ర రాయ్ 1948 నుండి 1962 వరకు 14 సంవత్సరాలు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా పనిచేసి అనేక వైద్యశాలలు నెలకొల్పి లక్షలాదిమంది పేద ప్రజలకు వైద్య సేవలు ఉచితంగా అందించి వారి ప్రాణాలను కాపాడిన దేవుడు. తల్లిదండ్రులు జన్మనిస్తే ,డాక్టర్లు పునర్జన్మిస్తారు. వైద్యులు అనేక రకాల అనారోగ్యాలను ధైర్యంగా ఎదుర్కొంటూ తమ ప్రాణాలను పణంగా పెట్టి లక్షలాదిమంది ప్రాణాలను కాపాడుతారు, ప్రపంచాన్ని ఓ ఆట ఆడుకున్న కరోనా వైరస్ ను ధైర్యంగా ఎదుర్కొని ప్రపంచ మానవాళికి ఉపశమనాన్ని కలిగించారు. డాక్టర్లు నియమ, నిబద్ధతతో, త్యాగనిరతితో, సహనంతో రోగులకు సేవలు చేసే వైద్యులను మనమందరము గౌరవించడం మన బాధ్యత. ప్రాణాలను కాపాడడానికి రెడీగా ఉండే వారే వైద్యులు, ఆగిపోయే ఊపిరిని నిలిపే దైవం డాక్టర్, తర్వాత దేవుడు డాక్టర్. భారత ప్రభుత్వము ఆరోగ్య ప్రదాత అయిన డాక్టర్ బిధాన్ చంద్రరాయ్ కి 1961 ఫిబ్రవరి 4న భారత రత్న అవార్డు ప్రధానం చేశారు. ఆయన 1882 జులై 1న జన్మించి 1962 జూలై 1న మరణించారు. అని అన్నారు ఈకార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ యాదగిరి, ఆర్.యం.పి, పీ.యం.పీలు లక్ష్మీపతి, శంకర్, తిరుపతి, ఆనంద్, లింగారెడ్డి, రామకృష్ణ, భగవంతు, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేయాలి

- ఎమ్మెల్యే నరేందర్‌కు వినతిపత్రం



**వరంగల్, జూలై 01(తీన్మార్ న్యూస్):**

తెలంగాణ రాష్ట్ర రెడ్డి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ వారి ఆధ్వర్యంలో ఓ సిటీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ ను మర్యాదపూర్వకంగా కలిసి రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేయాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుకు తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని రెడ్డి సామాజిక వర్గం యొక్క సమస్యలను ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కార మార్గం చూపుతానని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వారికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రెడ్డి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు గోపు జైపాల్ రెడ్డి, మాజీ కూడా చైర్మెన్ మర్రి యాదవ రెడ్డి, రావుల నరసింహారెడ్డి, రెంటాల కేశవరెడ్డి, గంగిడి ప్రభాకర్ రెడ్డి, నాగవెల్లి కేశవరెడ్డి, చల్ల రఘుపతి రెడ్డి, గుజ్జుల శ్రీనివాస్ రెడ్డి, మా రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మోడీ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై ఇంటింటికీ బిజెపి ప్రచారం

- మహాజన్ సంపర్క్ అభియాన్ లో పాల్గొన్న భువనగిరి మాజి ఎంపి బూర నర్సయ్య గౌడ్



**ఇబ్రహీంపట్నం, జూలై 01(తీన్మార్ న్యూస్):**

మహాజన్ సంపర్క్ అభియాన్ లో భాగంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, అబ్దుల్లాపూర్మెట్ మండలం బలిజగుడా గ్రామంలో భువనగిరి మాజి పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్ ఇంటింటికి వెళ్లి మోడీగారి 9 సంవత్సరాల పరిపాలన, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు,చేపట్టిన ప్రగతిపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బూర నర్సయ్య గౌడ్ మట్లాడుతూ రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారం లోకి వస్తే అన్ని సమస్యలు పరిష్కార మవుతాయన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి పార్టీ ప్రచారం చేసుకుందన్నారు. ప్రధాని మోదీ అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు బండిగారి విష్ణు, బలిజగుడా సర్పంచ్ వీరస్వామి గౌడ్, బూత్ అధ్యక్షుడు ఉప్పు నరేష్, వార్డు మెంబర్స్ బద్రి,యాదగిరి, రజనీకాంత్, కో ఆప్షన్ మెంబర్ లక్ష్మీ నారాయణ, సీనియర్ నాయకులు రమేష్,బి ఎస్ పాపయ్య, రంగారెడ్డి జిల్లా మహిళ మోర్చా జనరల్ సెక్రటరీ రమాదేవి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్నవారికి అండగా తెలంగాణ ప్రభుత్వం





- చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

**హనుమకొండ జిల్లా, జూలై 01(తీన్మార్ న్యూస్):**

బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లోని వివిధ డివిజన్లకు చెందిన అనారోగ్యంతో బాధపడుతు చికిత్స పొందినటువంటి వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 19 మందికి రూ.14,20,000 చెక్కులను ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ బాధితులకు అందజేశారు. ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆర్థికంగా భరోసా కల్పించేందుకే సీఎం సహాయ నిధి చెక్కులను అందజేస్తున్నామని తెలిపారు. ఆపదలో ఉన్నవారికి ఆదుకునే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ సహాయ నిధిని అందిస్తుందని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, సబ్బండ వర్గాల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ప్రభుత్వాన్ని మళ్లీ ఏర్పాటు చేసే విధంగా లబ్ధిదారులు సహాయ సహకారాలు అందించాలని అన్నారు. ఇలాంటి సంక్షేమ పథకాలు వేరే రాష్ట్రంలో ఉన్నాయా అని ప్రతిపక్ష పార్టీలను ఉద్దేశించి మాట్లాడారు. అభివృద్ధి చేస్తున్నటువంటి వారిపై నిందలు వేయడం సమంజసం కాదని, కొత్తగా వచ్చినటువంటి వారికి తెలియదన్నారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీలు అభివృద్ధిలో పోటీ పడలే తప్ప చిల్లర మాటలు మాట్లాడవద్దు అని అన్నారు. ఇన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన అటువంటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి కేసీఆర్ ను మళ్లీ గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని అన్నారు. ఆపదలో ఉన్నటువంటి వారికి స్థానికంగా ఉన్న డివిజన్ అధ్యక్షులు, కార్పోరేటర్లు, స్థానిక నాయకుల దృష్టికి తీసుకువస్తే వారు మా దృష్టికి తీసుకొస్తున్నారని అలా చాలామందికి లబ్ధి చేకూరిందని వారంతా బిఆర్ఎస్ పార్టీకి అండగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కూడా మాజీ చైర్మన్ మరి యాదవ రెడ్డి, కార్పొరేటర్లు చెన్నం మధు, నర్సింగారావు, విజయలక్ష్మి సురేందర్, మానస రాంప్రసాద్, నలబోల సతీష్, కేశవరెడ్డి, సంపత్ రెడ్డి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పగడాల కనకయ్య ఫౌండేషన్ చైర్మన్ ముత్తు జన్మదిన వేడుకలు

- ఆలయాల్లో ప్రత్యేక పూజలు,సన్మానాలు,కేక్ కటింగులు
- సోషల్‌మీడియాలో వివిధ రంగాలకు చెందిన ప్రముఖుల శుభాకాంక్షలు
- ఉచిత వైద్య శిబిరం, రక్తదాన శిబిరం

**యాచారం, జూలై 01(తీన్మార్ న్యూస్):**

పగడాల కనకయ్య మెమోరియల్ ఫౌండేషన్ చైర్మన్ ముత్తు జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి భారీగా అభిమానులు పెద్ద కాన్వాయ్? గా మాల్ లో ఉన్న పగడాల కనకయ్య ఫౌండేషన్ వద్దకు చేరుకున్నారు. ఉదయం నుండి పలువురు సోషల్ మీడియా వేదికగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పుట్టినరోజు సందర్భంగా మంచాల, యాచారం, మర్రిగూడ, చింతపల్లి మండలాలతో పాటు మాల్ చుట్టుపక్కల నలుమూలల నుండీ అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కనకయ్య ఫౌండేషన్ చైర్మన్ ముత్తు ను పులమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి కేక్‌ను కట్ చేపించారు. పగడాల కనకయ్య ఫౌండేషన్ చైర్మన్ ముత్తు ఎల్లవేళలా సుఖ సంతోషాలతో ఉంటూ తను నవ్వుతూ అందరిని నవ్విస్తూ ఉండాలని ఇలాంటి జన్మదిన వేడుకలు మరి ఎన్నో జరుపుకోవాలని అభిమానులు కోరారు. ఖర్మన్ ఘాట్ జీవన్ కేర్ హాస్పిటల్ ఆద్వర్యం లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం, రక్తధాన శిబిరాలను ముత్తు ప్రారంబించారు. ముత్తు మాట్లాడుతు అత్యవసర స్థితిలో ఉన్న రోగికి రక్తం అవసరం ఉంటుందని, రోడ్డు ప్రమాద ఘటనల్లో గాయపడి సకాలంలో రక్తం అందక చనిపోయినవారు ఎక్కువ సంఖ్యలో ఉంటున్నారని అన్నారు. రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యం మరింత మెరుగ్గా ఉంటుందని తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమాని ప్రారంబించారు. పగడాల కనకయ్య ఫౌండేషన్ చైర్మన్ ముత్తు తన పుట్టిన రోజు సందర్భంగా శు భాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో కిషన్, ధండేత్కర్ మల్కాజీ, లాలూ నాయక్, పుప్పాల పాపయ్య, బాస లక్ష్మణ్, పగడాల కనకయ్య ఫౌండేషన్ సభ్యులు, వైద్యులు, వైద్య బృందం చిన్నలు, పెద్దలు అభిమానులు, తధితరులు పెద్ద ఎతున్న పాల్గొన్నారు.





## కంచనపల్లి ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలల్లో స్కూల్ బ్యాగ్‌లు పంపిణీ



**వలిగొండ,జూలై01(తీన్మార్ న్యూస్):**

వలిగొండ మండలంలోని కంచనపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో అమ్మ-నాన్న అనాథ ఆశ్రమం వ్యవస్థాపకుడు గట్టు శంకర్ మరియు లయన్స్ క్లబ్ చౌటుప్పల్ సేవా సంస్థ వారి సౌజన్యంతో సేవా భారత్ జిల్లా ఇంఛార్జి వేముల హరిక్రిష్ణ అధ్వర్యంలో పాఠశాలలోని విద్యార్థులకు స్కూల్ బ్యాగ్ లు మరియు వాటర్ బాటిల్, మౌళిక వసతులు కలిగిన సేవా భారత్ ఎడ్యుకేషన్ కిట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ కొమురెల్లి రమా బాలకృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ గంగారాం రమేష్, ఎస్ఎంసి చైర్మన్ మహేష్, మాజీ ఉపసర్పంచ్ వడ్లకొండ నరసింహ, రిటైర్డ్ టీచర్ దొడ్డి బిక్షపతి, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రయివేట్ పాఠశాలల్లో విద్యా వ్యాపారం అరికట్టాలి : ఎస్‌ఎఫ్‌ఐ

- ప్రైవేట్ పాఠశాలల్లా తనిఖీ నిర్వహించడంలో మండల విద్యా అధికారి ఎంఈఓ నిర్లక్ష్యం విడాలి
- ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు



**వలిగొండ, జూలై 01(తీన్మార్ న్యూస్):**

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వలిగొండ కమిటీ ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశంలో మండల కార్యదర్శి వేముల నాగరాజు అధ్యక్షతన జరుగగా ఈసమావేశంకి ముఖ్య అతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యా సంస్థలలు విచ్చలవిడిగా విద్యా వ్యాపారం సాగిస్తున్నారు. ఈ విద్యా వ్యాపారంని వెంటనే అరికట్టాలన్నారు. అదేవిధంగా వలిగొండ మండల కేంద్రంలో నడుస్తున్న ప్రయివేట్ పాఠశాలల్లో పుస్తకాలు యూనిఫామ్స్ పేరుతో వేలకు వేలుగా వ్యాపారంగా మార్చి పుస్తకాలు అమ్ముతున్న పరిస్థి ఉన్న ఇవన్నీ ఎంఈఓ దృష్టికి పోయిన ఎలాంటి స్పందన కూడా లేకుండా పోయింది అన్నారు. మరియు మండల కేంద్రం కి విద్యా అధికారి గా ఉన్న ఎంఈఓ ఎప్పుడూ వస్తున్నాడో ఎప్పుడూ పోతున్నాడో కనిపించాలన్ని పరిస్థితి ఏర్పడుతుంది అన్నారు. ఎంఈఓ వెంటనే మండల వ్యాప్తంగా ఉన్న పాఠశాలలు తానిఖీ నిర్వహించి, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ అరికట్టాలన్నారు. లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ గా పెద్ద ఎత్తున మండల కేంద్రంలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఫర్దిన్, సంజయ్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి గ్రామ ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక



**యాచారం, జూలై 01(తీన్మార్ న్యూస్):**

ఎబిసిడి వర్గీకరణ సాధనకై మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు సంస్థ గత నిర్మాణంలో భాగంగా యాచారం మండలం కొత్తపల్లి గ్రామంలో యాచారం మండల ఉపాధ్యక్షులు మంద లింగం మాదిగ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా కో కన్వీనర్ పోతుగంటి కృష్ణ మాదిగ హాజరు అయ్యారు. నూతన గ్రామ కమిటీ అధ్యక్షులు కొండపురం యాదయ్య మాదిగ, ఉపాధ్యక్షులు కంబాలపల్లి తిరుమలేష్ మాదిగ, ప్రధాన కార్యదర్శి కంబాలపల్లి వెంకటేష్ మాదిగ, ప్రచార కార్యదర్శి కంబాలపల్లి శివ మాదిగ, కోశాధికారి కంబాలపల్లి యాదగిరి మాదిగ, కార్యదర్శి యాచారం పరమేష్ మాదిగ, కార్యవర్గ సభ్యులు జంగయ్య మాదిగ, చంద్రయ్య మాదిగ, బాలయ్య మాదిగ, జంగయ్య మాదిగ, వెంకటయ్య మాదిగ, గౌరవ సలహాదారులు కావలి బాలయ్య మాదిగ, వెంకటయ్య మాదిగ లు ఎన్నికయ్యారు. ఈ యొక్క కార్యక్రమంలో కొత్తపల్లి గ్రామ మాజి అధ్యక్షులు కంబాలపల్లి జంగయ్య, ప్రశాంత్, కొండల్, తరుణ్, శంకర్, జగన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు ప్రజల్లో తీసుకెళ్లాలి

- గెలుపే లక్ష్యంగా పనిచేయాలి
- బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ర్యాకల శ్రీనివాస్



భువనగిరి, జూలై 01(తీన్మార్ న్యూస్):

మండలంలోని తాజ్పూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం రోజున ఎమ్మెల్యే పైల్లా శేఖర్ రెడ్డి ఆదేశానుసారం గ్రామానికి ఇన్చార్జిగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, సర్పంచ్ బొమ్మరపు సురేష్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బూత్ కమిటీలు వేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని, ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, స్థానిక శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులను, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలని మూడవ సారి గెలిపించుకొని హ్యాట్రిక్ సాధించాలని కోరారు. బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు గారు అన్నారు. ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి తీసుకున్నటువంటి నిర్ణయాన్ని తాజ్పూర్ గ్రామంలో బూత్ కమిటీలు వేశారు. 8 వార్డులకు గాను ప్రతి వార్డుకు కన్వీనర్, కో కన్వీనర్ ల ను నియమించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గంజి సందీప్, సోమన నగేష్, ఓరుగంటి శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు ఓరుగంటి రమేష్, ఓరుగంటి నాగయ్య, ఓరుగంటి వేణు, రాంపల్లి అరుణ్, పండుగ కిరణ్, పల్లెపాటి రామస్వామి, గుల్లని రాజు, బొమ్మరపు బాలరాజ్, ఎస్కే హైమద్, ఓరుగంటి ప్రవీణ్, గుల్లపల్లి ప్రవీణ్, బీట్కూరి బాలరాజ్, బీట్కూరి బిక్షపతి, దేవనూరి భాస్కర్, బొమ్మరపు నవీన్, మరియు బిఆర్ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# రజకుల సమస్యలు పరిష్కరించిన కనిపించే దైవం కేసీఆర్

- రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సట్టు తిరుమలేష్



రాజపేట, జూలై 1(తీన్మార్ న్యూస్):

రజకుల సమస్యలను పరిష్కరిస్తూ అనేక సంక్షేమ పథకాలు ఉత్తర్వులను జారీ చేస్తూ ఆదుకుంటున్న ముఖ్యమంత్రి కేసీఆర్ కనిపించే దైవమని తెలంగాణ రాష్ట్ర రజక సంఘం ప్రధాన కార్యదర్శి సట్టు తిరుమలేశ అన్నారు. శనివారం రాజపేట శ్రీ మహాత్మా గాంధీ విగ్రహం కూడలి వద్ద ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి మండలంలోని రజకులు నాయకులు టిఆర్ఎస్ పెద్దల సమక్షంలో సట్టు తిరుమలేశ పాలాభిషేకం నిర్వహించిన సందర్భంగా మాట్లాడారు. సమైక్య రాష్ట్రంలో రజకుల పరిస్థితి అధ్వానంగా ఉండేదని కులవృత్తిపై ఆధారపడ్డ వారంతా అప్పులపాలై అర్ధాకలికి కుటుంబ పోషణ కొనసాగించారని అన్నారు. కేసీఆర్ రాష్ట్రము ఏర్పాటు చేసినప్పటి నుండి రజక వృత్తిలో పెట్టుబడిదారుల నివారణకై కులవృత్తిని నమ్ముకుని జీవిస్తున్న వారికి చేయూతనిచ్చారని వివరించారు. అందులో భాగంగా ప్రభుత్వ సంస్థల్లో బట్టలు ఉతికే పని రజకులకే ఇవ్వాలని ఉత్తర్వులు జారీచేసి రజకుల జీవితాల్లో వెలుగు నింపారని చెప్పారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో రజకులు సామాజికంగా, ఆర్థికంగా, విద్యా ,ఉద్యోగ పరంగా చాలా వెనుకబడి ఉన్నారని వృత్తిపరంగా రజకులు అన్ని ప్రజలకు సేవలు అందిస్తున్నారని తెలంగాణలోని రజకులు ఆర్థికంగా బలోపేతానికై ప్రభుత్వ సంస్థల్లో బట్టలుతికే పని పెట్టుబడిదారులకు కాంట్రాక్టర్లకు కాకుండా రజక సొసైటీకి ఇవ్వాలని సీఎం కేసీఆర్ నిర్ణయించడం ఎంతో గొప్ప విషయం అన్నారు. ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్స్, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ గురుకులాలలో స్పోర్ట్స్ హాస్టల్స్ రాష్ట్ర జిల్లా హెడ్ క్వార్టర్లలో రాష్ట్రంలో ఉన్న దేవాలయాలలో టూరిజం కార్పొరేషన్ డిపార్ట్మెంట్లలో, హరిత, కాకతీయ గెస్ట్ హౌస్లలో, రోడ్డు భవనాల గెస్ట్ హౌస్లలో, పోలీసు డిపార్ట్మెంట్లు, బెటాలియన్లలో, ప్రభుత్వ ఆసుపత్రులలో, ఆర్టీసీలో మినిస్టర్స్ ఆఫ్ వాటర్స్ లలో బట్టలు ఉతికే పనిని రజక సొసైటీలకు మాత్రమే కేటాయించే విధంగా బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం ఉత్తర్వులు జారీ చేశారని అందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ కు రజకులు రుణపడి ఉంటారని మేలు మరువలేనిదని సట్టు తిరుమలేశ అన్నారు. ఈ కార్యక్రమానికి రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సట్టు తిరుమలేష, గిరిరాజు వెంకటయ్య, మొగిలి ఇస్తారి, ఎస్ .సిద్ధులు, జూపల్లి రాములు, వరిమడ్ల రాజయ్య, కాలపెల్లి పోచయ్య, వెంకటపురం, రాజు, సింగారం కనకయ్య, జాల నరసింహులు, నమిలే బాలకృష్ణ , ఐరన్ పరుశురాం, మదర్ డైరీ డైరెక్టర్ రామ్ రెడ్డి, ఎర్ర గోకుల యశ్వంత్, రజక కులస్తులు పెద్దలు పాల్గొన్నారు.

# డాక్టర్ దేవునితో సమానం





- జిల్లా ప్రెసిడెంట్ జయప్రకాష్

జోగులాంబ గద్వాల జిల్లా, జూలై 01(తీన్మార్ న్యూస్) :

జిల్లాలోని అలంపూర్ నియోజక వర్గం రాజోలి మండల కేంద్రము లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ జోగులాంబ గద్వాల జిల్లా ప్రెసిడెంట్ జయప్రకాష్ ఆధ్వర్యంలో నేషనల్ డాక్టర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధుబాబు ను శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. స్వీట్స్ తినిపించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రెసిడెంట్ జయప్రకాష్ మాట్లాడుతూ డాక్టర్ దేవునితో సమానం అని ఆయన అన్నారు. వైద్యం అంటే ఒక వృత్తి గా కాకుండా ప్రజలకు ప్రాణం పోసే మహా శక్తి డాక్టర్ లు అని ఆయన కొనియాడారు. మనిషి కి జన్మ దేవుడు ఇస్తే చావు బతుకుల మధ్య ఉన్న వారిని పునర్జన్మ ఇచ్చేది వైద్యులే అని ఆయన మాట్లాడుతూ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రెసిడెంట్ జయప్రకాష్, స్టాఫ్ నర్స్ జమున, శైలు, వెంకటేశ్వరి, శిరీష, ఏఎన్ఎమ్ లు, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అవినీతి ఒక్కొక్కటిగా బట్టబయలు

- లింగమనేనికి అద్దె చెల్లిస్తే రుజువులు చూపాలి
- అధికార దుర్వినయోగానికి ఇదో మచ్చుతునక
- లింగమనేని ఇంటిని ఎసిబి స్వాధీనంపై సజ్జల

అమరావతి, జూలై1(తీన్మార్ న్యూస్) :

తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు నివాసం ఉంటున్న ఇల్లును న్యాయస్థానం జప్తుకు ఆదేశించటం సంచలనంగా మారింది. ఈ వ్యవహారంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. రాజధాని విషయంలో చంద్రబాబు అవినీతికి పాల్పడిన వ్యవహారాలు అన్ని బయటకు వస్తాయని అన్నారు. చంద్రబాబు అక్రమంగా నివాసం ఉంటున్న లింగమనేని గెస్ట్ హౌస్తోపాటుగా నారాయణ ఆస్తులను పాక్షికంగా జప్తు చేసేందుకు ఏసీబీ కోర్టు అనుమతించటం పై సజ్జల స్పందించారు. లింగమనేని ఇంటికి చంద్రబాబు అద్దె చెల్లిస్తే ఆధారాలు బయటపెట్టాలని సజ్జల రామకృష్ణా రెడ్డి సవాల్ చేశారు. చంద్రబాబుకు, లింగమనేనికి మధ్య ఏం ఒప్పందం జరిగిందో మీడియాకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఒక పరిశోధనా సంస్థ ప్రాథమిక ఆధారాలతోనే చంద్రబాబు ఉంటున్న నివాసాన్ని జప్తు చేసిందని ఆయన వివరించారు. అధికారంలో ఉన్న రోజుల్లో ఈ కుంభకోణంలో అప్పటి మంత్రి నారాయణ కూడా లింక్గా వ్యవహరించా రని అన్నారు. అధికార దుర్వినియోగానికి ఈ కేసు నిఖార్సైన ఉదాహరణగా సజ్జల వ్యాఖ్యానించారు. చంద్రబాబు చేసిన స్కాంలు ఆధారాలతో సహా బయటకు వస్తాయని తెలిపారు. ప్రాథమిక ఆధారాలను బట్టి సంతృప్తి చెందటం వల్లనే జప్తునకు కోర్టు అనుమతించిందని అన్నారు. పెద్దనోరు పెట్టుకుని మాట్లాడితే అబద్దాలు నిజాలు అయిపోతాయి అన్నట్లుగా తెలుగుదేశం పార్టీ వ్యవహరిస్తోందని సజ్జల రామకృష్ణా రెడ్డి అన్నారు. కుంభకోణమే జరుగలేదంటూ బుకాయిస్తున్న తెలుగుదేశం ఎందుకు భయపడుతోందో చెప్పాలని అన్నారు. చంద్రబాబు తన హయాంలో లింగమనేని ఇల్లు ప్రభుత్వానికి ఇచ్చినట్లు చెప్పటం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఉన్నవి లేనట్లుగా ప్రచారం చేసి, నోరు ఉంది కదా అని ఏదొకటి మాట్లాడేస్తే సరిపోదని ఆయన హితవు పలికారు. చంద్రబాబుపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారంటూ తెలుగు దేశం నేతలు చేస్తున్న ప్రచారాలను సజ్జల రామకృష్ణా రెడ్డి ఖండించారు. రాజకీయ కక్ష సాధింపు చేయాలి అనుకుంటే జగన్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఒక్కొక్కరిని కేసుల్లో ఇరికించి లోపల వేసి ఉండే వారని అన్నారు. అయితే తాము అలాంటి చర్యలకు పాల్పడాల్సిన అవసరం లేదని, తగిన ఆధారాల సేకరించిన తర్వాతే విచారణ జరుగుతోందని వివరించారు. స్కాం అనేది చంద్రబాబు తలలో పుట్టిన ఆలోచనల నుంచి వచ్చిందని విమర్శించారు సజ్జల. ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్ మెంట్ మార్పు చేసినట్లు ఆధారాలు స్పష్టంగా ఉన్నాయని, మొత్తం కుంభకోణంలో లింగమనేని ఇల్లు టిప్ ఆఫ్ ది ఐస్ బర్గ్ అని వ్యాఖ్యానించారు. చంద్రబాబు నివాసం ఉంటున్న లింగమనేని గెస్ట్ హౌస్ను జప్తు చేయాలని సీఐడీ దాఖలు చేసిన పిటిషన్ను ఏసీబీ కోర్టు అనుమతి ఇచ్చింది. లింగమనేని రమేష్ కు నోటీస్ ఇవ్వాలని కోర్టు ఆదేశించింది. పిటిషన్ను అనుమతించడంతో ఇంటిని జప్తు చేసినట్లేనని భావిస్తున్నారు. ఇక లింగమనేని ఇంటిని అమ్మడం లేదా తనఖా పెట్టడం వంటివి చేయకూడదని న్యాయవర్గాలు చెబుతున్నాయి. కరకట్ట వద్ద గల లింగమనేని ఇంటి జప్తునకు అనుమతి కోరుతూ ఏపీ సీఐడీ దాఖలు చేసిన పిటిషన్ పై విజయవాడ ఏసీబీ కోర్టులో కేసు విచారణాధికారి ఏఎస్పీ కోర్టుకు హాజరై వివరాలు సమర్పించారు. ఇరువైపుల వాదనలు విన్న కోర్టు సీఐడీ పిటిషను అనుమతిస్తూ తీర్పు ఇచ్చింది.



# ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎస్సై సుధాకర్ రెడ్డి



రాజాపేట, జూలై 01(తీన్మార్ న్యూస్):

పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో రేణిగుంట గ్రామ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న తిరుపతి తరహాలో ఏడు ద్వారాల దేవాలయ శ్రీ సంకల్ప సిద్ధి వెంకటేశ్వర స్వామి టెంపుల్ లో రాజాపేట ఎస్సై సుధాకర్ రెడ్డి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గుడి ఆవరణలో గుడిని మొత్తం సందర్శించారు. గుడి ట్రస్టు సభ్యులు ఎస్సై కి ప్రత్యేకంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సోదిరెడ్డి నాగిరెడ్డి, కుంభాల ఎల్లారెడ్డి, కూర బద్రీనాథ్, తుమ్మడ శ్రీనివాస్, రాజాపేట పట్టణ వ్యాపారస్తులు గుడి సేవా సభ్యులు గుర్రాల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి

- మంత్రి అంబటిని కోరిన సిపిఎం బృందం



గుంటూరు, జూలై1(తీన్మార్ న్యూస్) :

పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ శనివారం గుంటూరులో నీటిపారుదల శాఖ మంత్రి అంబటి రాంబాబుకు సిపిఎం బృందం వినతిపత్రం అందజేశారు. నిర్వాసితుల సమస్యలపై ఈ నెల 5న ఉన్నత స్థాయి సమావేశం ఏర్పాటు చేస్తామని మంత్రి అంబటి రాంబాబు వెల్లడించారు. సిపిఎం బృందంలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు యం.ఏ.గఫూర్, ఎమ్మెల్సీ లక్ష్మణరావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకటేశ్వరరావు, రంపచోడవరం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్, పార్టీ నాయకులు యం.నాగమణి, గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు తదితరులు ఉన్నారు. మరోవైపు పోలవరం పోరుకేక'కు సంఘీభావం తెలియజేస్తూ విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రలో దళిత, గిరిజన, ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. పోలవరం ప్రాజెక్టు కింద లక్ష ఐదువేల కుటుంబాలు నిర్వాసితులు అవుతున్నారని పేర్కొన్నారు. వీరిలో అత్యధికులు గిరిజనులు. వీరి న్యాయమైన సమస్యలు పరిష్కారం చూపడంలో కేంద్ర, రాష్ట్ర పాలకులు విఫలం అయ్యారని తెలిపారు.. వీరి సమస్యలు పరిష్కారం కోసం 400 మందికి పైగా పాదయాత్ర చేస్తున్నారు. వీరి న్యాయమైన సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలని దళిత, గిరిజన ప్రజాసంఘాలుగా డిమాండ్ చేశాయి.

# 12వరోజు మొదలైన పోరుకేక యాత్ర





- తంగేళ్లమూడి నుంచి ప్రారంభం
- మద్దతు పలుకుతున్న స్థానిక ప్రజలు
- సమస్యలను వివరిస్తూ సాగుతున్న నేతలు

ఏలూరు, జూలై1(తీన్మార్ న్యూస్) :

గత 11 రోజులుగా నిర్విఘ్నంగా అలుపెరుగని అకుంఠిత దీక్షతో విజయవంతం గా సాగిన ' పోలవరం పోరు కేక మహాపాదయాత్ర ' 12వ రోజైన శనివారం ఏలూరులోని తంగేళ్ళమూడిలో ఉత్సాహంగా ప్రారంభమయ్యింది. ఈ పాదయాత్రకు ఆలిండియా లాయర్స్ అసోసియేషన్ మద్దతు తెలిపి పాల్గొంది. డప్పు కళాకారులు పాదయాత్రకు ముందుగా సాగారు. నిర్వాసితుల సమస్యలను ఆలకిస్తూ.. కర్తవ్యం నిర్దేశిస్తూ పోలవరం పోరుకేక మహాపాదయాత్ర సాగుతోంది. పోలవరంలో ముంపునకు గురవుతున్న ఎనిమిది మండలాల్లో దాదాపు లక్షా ఐదువేల కుటంబాలు నిర్వాసితులవుతున్నాయని తెలిపారు. చెట్టుకొకరు.. పుట్టకొకరు అన్నట్లుగా వారి పరిస్థితి తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్వాసితులకు భూమికి భూమి, 18 ఏళ్లు నిండిన వారికి పునరావాస పరిహారం, వ్యవసాయ కూలీలకు ప్యాకేజీ, కుటుంబానికో ఉద్యోగం ఇవ్వాల్సి ఉందన్నారు. సిఎం జగన్ మాత్రం ఏమీ చేయడం లేదన్నారు. నిర్వాసితులకు అండగా నిలవాలని అన్నారు. మనం ఎకరా భూమి పోతే చాలా బాధపడతామని, నిర్వాసి తులు సర్వం కోల్పోతున్నారని అన్నారు. 2013 భూసేకరణ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు నిర్మాణం చేస్తూ నిర్వాసితులను ముంచేస్తున్నారన్నారు. గతేడాది వచ్చిన గోదావరి వరద మోడీ, జగన్ తెచ్చిందేనన్నారు. మళ్లీ వరదలు వచ్చే అవకాశం ఉందని, ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. గతేడాది మాదిరి అడవులు, కొండల పాలు చేయకుండా వెంటనే పునరావాస ప్యాకేజీ ఇవ్వాలని, వరద పరిహారం ఇవ్వాలని కోరారు. కేంద్రంలో అమానవీయ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అడగలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. 90 శాతం హామీలు అమలు చేశామని చెబుతున్న జగన్ ముంపు మండలాల పరిస్థితి చెప్పాలన్నారు. అమ్మఒడి, వృద్ధాప్య పింఛను ఇస్తే సరిపోతుందా అని ప్రశ్నించారు. గతేడాది వరదలకు ఇక్కడి ప్రజలు దుర్భర పరిస్థితి ఎదుర్కొన్నారన్నారు. ప్రాజెక్టు కట్టి తెచ్చిన వరద అని అన్నారు. ఇప్పటి వరకూ పదిశాతం కూడా పరిహారం ఇవ్వలేదన్నారు. నాలుగో తేదీన జరిగే సభకు అందరూ తరలి రావాలని పిలుపునిచ్చారు. జాతీయ ప్రాజెక్టుగా ఉన్న పోలవరం నిర్వాసితుల కు దిక్కులేదని,ప్రాజెక్టు నిర్వాసితుల పరిస్థితి ఏ విధంగా ఉంటుందోనని ఆందోళన వ్యక్తం చేశారు. గిరిజనులకు, గిరిజనేతరులకు మధ్య విబేధాలు సృష్టిస్తున్నారన్నారు.

# తెరుచుకున్న బాబ్లీ గేట్లు

నిజామాబాద్, జూలై 1(తీన్మార్ న్యూస్) :

తెలంగాణ, మహారాష్ట్ర ఇరిగేషన్ శాఖ అధికారులు బాబ్లీ ప్రాజెక్ట్ 14 గేట్లను ఎత్తివేశారు. దీంతో గోదావరి జలాలు శ్రీరామ్‌సాగర్ వైపు పరుగులు తీశాయి. ప్రతీ సంవత్సరం జులై 1వ తేదీ నుంచి 28వ తేదీ వరకు అధికారులు బాబ్లీ ప్రాజెక్టు గేట్లను తెరుస్తారు. ఆ ప్రకారంగానే... ఈరోజు గేట్లను తెరిచారు. మరోవైపు... శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్ట్‌కు వరద నీరు కొనసాగుతోంది. ప్రస్తుతం ప్రాజెక్ట్‌కు 553 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతోంది. దీంతో, ప్రాజెక్ట్‌లో ప్రస్తుత నీటి మట్టం 1064 అడుగులుగా నమోదైంది. ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటి మట్టం 1090 అడుగులుగా ఉంది.

# బండి సంజయ్ మార్పు సరికాదు

- బిజెపిని గ్రామాల్లోకి తీసుకెళ్లిన నేత బండి
- మాజీమంత్రి విజయరామారావు స్పష్టీకరణ

హైదరాబాద్,జూలై 1(తీన్మార్ న్యూస్) :

బీజేపీ అధ్యక్షుడిగా బండి సంజయ్ మార్పు ఆలోచన ఆత్మహత్య సదృశ్యమే అని మాజీ మంత్రి విజయరామారావు వ్యాఖ్యలు చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. బండి సంజయ్‌ను మార్చితే బీజేపీలో చేరికలు కాదు.. ఉన్న వారు బయటకు పోవటం ఖాయమన్నారు. బండి సంజయ్ కంటే అధ్యక్షుడిగా బలమైన నేత బీజేపీలో లేరని స్పష్టం చేశారు. జంట నగరాలకే పరిమితమైన బీజేపీని గ్రామగ్రామానికి తీసుకెళ్ళిన ఘనత బండి సంజయ్‌దే అని కొనియాడారు. బండి సంజయ్ మాదిరి పార్టీ కోసం శ్రమ చేసే బలమైన నేత బీజేపీలో లేరని తెలిపారు. సీఎం కేసీఆర్‌ను ఎదుర్కోవడానికి బండి సంజయ్ చాలని స్వయంగా మోదీ, అమిత్ షాలు బహిరంగ సభలో చెప్పారని గుర్తుచేశారు. బీఆర్ఎస్, బీజేపీ మధ్య లోపాయికారి ఒప్పందం ఉందన్న అనుమానం ప్రజల్లో ఉన్నమాట వాస్తవమన్నారు. కాళేశ్వరం ప్రాజక్టు కేసీఆర్‌కు ఏటీఎంలా మారిందన్న బీజేపీ జాతీయ నేతలు చర్యలు మాత్రం తీసుకోలేదని తెలిపారు. బండి సంజయ్‌ను మార్చలనే ఆలోచన ఉంటే హైకమాండ్ పునరాలోంచించుకోవాలని సూచించారు. బీఆర్ఎస్ పట్ల బీజేపీ అప్రోచ్‌లో మారితే ప్రజలు అనుమానించాల్సి వస్తుందన్నారు. అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకున్నా తాను బీజేపీలో కొనసాగుతాను అంటూ విజయరామారావు స్పష్టం చేశారు.

# నేడు ఖమ్మంలో కాంగ్రెస్ సభ

- ముఖ్య అతిథిగా హాజరవుతున్నరాహుల్
- పార్టీలో చేరనున్న పొంగులేటి తదితరులు
- పొంగులేటికి వ్యతిరేకంగా వెలసిన పోస్టర్లు
- ఎవరికి ఏదైనా జరిగితే కెసిఆర్‌దే బాధ్యతన్న పొంగులేటి

ఖమ్మం, జూలై 1(తీన్మార్ న్యూస్) :

ఖమ్మంలో ఆదివారం రాహుల్ సభ జరుగుననున్న నేపథ్యంలో భారీగా ఏర్పాట్లు చేశారు. జనాన్ని సమీకరించే పనిలో నేతలు ఉన్నారు. ఈ సభలోనే మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరుబోతున్నారు. ఈ తరుణంలో ఖమ్మంలో పోస్టర్లు కలకలం రేపుతున్నాయి. పొంగులేటి అనుచరుల శవాలు కూడా మిగలవని పోస్టర్ల ద్వారా గుర్తు తెలియని వ్యక్తులు హెచ్చరికలు జారీ చేసారు. ఖమ్మంలో పలు చోట్ల ఈ పోస్టర్లు దర్శనమిచ్చాయి. మంత్రి పువ్వాడ అజయ్‌పై బీఆర్ఎస్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆ పోస్టర్లలో హెచ్చరికలు జారీ చేశారు. మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఆయన వర్గీయుల చేరిక నేపథ్యంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఖమ్మంలో 2వతేదీన నిర్వహించ తలపెట్టిన సభకు ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. రాహుల్‌గాంధీ రానున్న ఈ సభకు తెలంగాణ జనగర్జన సభగా నేతలు పేరుపెట్టారు. ఈ సభను విజయవంతం చేసేందుకు ఇప్పటికే ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. ఖమ్మం-వైరా రోడ్డులో ఎస్ఆర్ గార్డెన్ సమీపంలోని వంద ఎకరాల స్థలాన్ని ఎంపిక చేసి.. యంత్రాలు, ట్రాక్టర్ల సాయంతో చదును చేశారు. వాహనాల పార్కింగ్ కోసం ఆ స్థలానికి సమీపంలోని మరో 50 ఎకరాల స్థలాన్ని గుర్తించారు. ఓ వైపు పార్టీ నేతలు, శ్రేణులతో పాటు త్వరలో పార్టీలో చేరబోయే పొంగులేటి అనుచరులు కూడా ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాతోపాటు అన్ని జిల్లాల నుంచి దాదాపు 5 లక్షల మంది వరకు జనసమీకరణ చేసి తమ సత్తా చాటాలని భావిస్తున్నారు. రాహుల్‌గాంధీతోపాటు కర్నాటక డీప్యూటీ సీఎం డీకే శివకుమార్, టీపీసీసీ అధ్యక్షుడు రేవంతరెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, కేంద్ర మాజీమంత్రి రేణుకాచౌదరి, రాష్ట్రానికి చెందిన పలువురు కాంగ్రెస్ ఎంపీలు, మాజీ ఎంపీలు, ఏఐసీసీ, పీసీసీ నేతలు ఈ సభకు హాజరుకానున్నారు. మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డితోపాటు మరికొందరు ఇతర జిల్లాల నేతలు అదే సభలో కాంగ్రెస్ పార్టీలో చేరబోతుండటంతో కాంగ్రెస్ పార్టీ కూడా ఈసభను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. మరో నాలుగు నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు రాబోతున్నందున ఈ సభ ఎన్నికల శంఖారావానికి వేదిక కానుందని, రాష్ట్ర కాంగ్రెస్‌లో కొత్త ఉత్సాహాన్ని తెస్తుందని నేతలు ఆశిస్తున్నారు. ఇదిలావుంటే 'చట్టం మీకు చుట్టమా కేసీఆర్? ఎంతమందిని చంపుతారో చంపండి' అంటూ మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఫైర్ అయ్యారు. ఖమ్మం నగరంలో ఆయనను హెచ్చరిస్తూ పోస్టర్లు వైరల్ అవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆయన మువ్వ విజయ్ బాబు, చీకటి కార్తీక్ లతో కలసి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మీడియాతో మాట్లాడారు.తనకు కానీ.. తన కార్యకర్తలకు కానీ ఏం జరిగినా కూడా సీఎం కేసీఆర్‌దే బాధ్యత అని అన్నారు. బీఆర్ఎస్ నేతల బెదిరింపులకు భయపడేది లేదన్నారు. తన కార్యకర్త ప్రతిఒక్కరినీ కాపాడుకుంటానన్నారు. తన కార్యకర్తలు, కాంగ్రెస్ శ్రేణులు ఎవరూ భయపడవద్దన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా పోరాడుతానన్నారు. కొంతమంది అధికారులకు చెబుతున్నానని.. కావాలంటే మీరు పింక్ కలర్ షర్ట్ వేసుసుకోండని సూచించారు. కొంత మంది అధికారులు రేపు శిక్షకు గురికాక తప్పదని.. తాను న్యాయపోరాటం చేస్తానని.. ఈ తాటాకు చప్పుళ్ళకు భయపడలేదు లేదని పొంగులేటి స్పష్టం చేశారు.

# మహారాష్ట్రలో ఘోర బస్సు ప్రమాదం

- బస్సులో మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధం
- 25మంది ప్రయాణికుల సజీవదహనం
- ప్రమాదం నుంచి బయటపడ్డ డ్రైవర్,క్లీనర్
- సహాయక చర్యలతో పాటు దర్యాప్తు చేపట్టిన పోలీసులు
- ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సిఎం కెసిఆర్

ముంబై,జూలై 1(తీన్మార్ న్యూస్) :

మహారాష్ట్రలోని బుల్డానాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. శనివారం వేకువజామున 1.30 గంటల సమయంలో బుల్ధానాలోని సమృద్ధి మహామార్గ్ ఎక్స్‌ప్రెస్‌వేపై ఓ ప్రైవేటు బస్సులో మంటలు చెలరేగాయి. కొద్దిసేపట్లోనే బస్సు పూర్తిగా దగ్ధమవడంతో అందులో ప్రయాణిస్తున్న 25 మంది సజీవ దహనమయ్యారు. డ్రైవర్ సహా మరో ఎనిమిది మంది గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలుచేపట్టారు. క్షతగాత్రులను దవాఖానకు తరలించారు. వారి పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు. ట్రావెల్స్ బస్సు నాగ్‌పూర్ నుంచి పుణె వెళుండగా.. ఒక్కసారిగా టైరు పేలడంతో అదుపు తప్పిందని బుల్ధానా ఎస్పీ సునీల్ కడసానే చెప్పారు. పక్కనే ఉన్న స్తంభాన్ని, ఆ తర్వాత డివైడర్‌ను ఢీకొట్టి బోల్తాపడిందని వెల్లడించారు. దీంతో బస్సులో మంటలు చెలరేగాయని, ఏం జరిగిందో తెలుసుకునే లోపే 25 మంది చనిపోయారన్నారు. మృతుల్లో ముగ్గురు చిన్నారులు ఉన్నారని తెలిపారు. ప్రమాద సమయంలో బస్సులో 33 మంది ఉన్నారన్నారు. బస్సు డ్రైవర్ ప్రాణాలతో బయటపడిట్లు పేర్కొన్నారు. ఈ ప్రమాదం నుంచి బస్సు డ్రైవర్ ప్రాణాలతో బయటపడ్డాడు. అయితే అతను చెప్పిన వివరాలు ఇలా ఉన్నాయి. తెల్లవారుజామున 1.35 నిమిషాలకు బుల్ధానా సిటీ వద్ద బస్సు టైరు పేలినట్లు చెప్పాడు. ఆ వెంటనే బస్సు సడన్‌గా టర్న్ తీసుకున్నట్లు తెలిపాడు. ఆ ఓవర్‌టర్న్ వల్లే బస్సుకు చెందిన డీజిల్ ట్యాంక్ లీకైందని, దాని వల్ల భారీ అగ్నిప్రమాదం సంభవించినట్లు పోలీసులు వెల్లడించారు. బస్సులో మొత్తం 33 మంది ప్రయాణికులు ఉన్నారు. ఈ ప్రమాదంలో 8 మంది ప్రాణాలు దక్కించుకున్నారు. ఇద్దరు డ్రైవర్లు, ఓ క్లీనర్ ఉన్నారు. అయితే దీంట్లో ఒక డ్రైవర్ మరణించాడు. క్లీనర్‌తో పాటు మరో డ్రైవర్ అదృష్టవశాత్తు ప్రాణాలతో బయటపడ్డారు. డోరు ఉన్న సైడే బస్సు పడిపోవడం వల్ల.. దాని నుంచి జనం తప్పించుకోలేకపోయినట్లు అంచనా వేస్తున్నారు. ఈ ప్రమాదంలో సజీవంగా ఉన్న వారు డ్రైవర్ సైడ్ వద్ద ఉన్న క్యాబిన్ సీటులో కూర్చున్నారు. వాళ్లు ముందు అద్దాలను పగులగొట్టి తప్పించుకున్నారు. ప్రమాదం సమయంలో బస్సులో ఉన్న ప్రయాణికులు అందరూ నిద్రలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ప్రమాదానికి గురైంది విదర్భ ట్రావెల్స్‌కు చెందిన బస్సుగా గుర్తించారు. నాగపూర్ నుంచి పుణె వెళ్తుంటే ఈ ఘటన జరిగింది. మృతిచెందిన కుటుంబాలకు సీఎం షిండే 5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. బుల్దానా జిల్లా శాఖ రెండు హెల్ప్‌లైన్ 7020435954, 07262242683)నెంబర్లను విడుదల చేశారు. బస్సు డ్రైవర్‌ను, కండక్టర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు మహారాష్ట్ర మంత్రి గిరీశ్ మహాజన్ తెలిపారు. బస్సు టైరు పేలడం వల్ల ప్రమాదం తీవ్ర స్థాయిలో ఉందని పోలీసులు వెల్లడించారు. ప్రయాణికులు నిద్రలో ఉన్న కారణంగా 25 మంది సజీవ దహనం అయ్యారు. బోల్తా కొట్టిన బస్సు డీజిల్ ట్యాంక్ లీకైందని, దాని వల్ల ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉన్నట్లు చెబుతున్నారు.ఆ బస్సు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు బీఆర్ఎస్ జాతీయ అధ్యక్షులు, సీఎం కేసీఆర్ సంతాపం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

# టీ-డయాగ్నొస్టిక్స్‌లో 134 వైద్య పరీక్షలు








- అన్నీ ఉచితమే అని వెల్లడించిన మంత్రి హరీష్

హైదరాబాద్,జూలై 1(తీన్మార్ న్యూస్) :

ఆరోగ్య తెలంగాణ కోసం కృషిచేద్దామని మంత్రి హరీశ్ రావు అన్నారు. ప్రభుత్వ దవాఖానల్లో అన్ని రకాల వైద్య సైవలు, పరీక్షలు ఉచితంగా అందిస్తున్నామని చెప్పారు. 70 శాతం ప్రసవాలు ప్రభుత్వ దవాఖానల్లోనే జరుగుతున్నాయని తెలిపారు. టీ-డయాగ్నొస్టిక్స్‌లో 134 వైద్య పరీక్షలు అందుబాటులోకి వచ్చాయి. హైదరాబాద్ కొండాపూర్ ప్రభుత్వ దవాఖాన నుంచి వర్చువల్‌గా 134 వైద్య పరీక్షలను మంత్రి హరీశ్ రావు ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. టీ-డయాగ్నోస్టిక్స్ ద్వారా 134 పరీక్షలు ఉచితంగా చేస్తున్నామన్నారు. అన్ని పీహెచ్‌సీల్లో ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తారని చెప్పారు. దేశంలో ఎక్కడా ఇలాంటి కార్యక్రమం లేదని తెలిపారు. రాష్ట్రంలోని 31 జిల్లాల్లో టీ-డయాగ్నొస్టిక్స్ కేంద్రాలు, రేడియాలజీ సెంటర్లు అందుబాటులోకి వచ్చాయని మంత్రి అన్నారు. మరో రెండు జిల్లాల్లో పనులు జరుగుతున్నాయని, త్వరలోనే వాటిని కూడా పూర్తిచేస్తామన్నారు. కరోనా సమయంలో వైద్యులు ప్రాణాలకు తెగించి పనిచేశారని, ప్రజలను మహమ్మారిబారినుంచి రక్షించారని వెల్లడించారు. రాష్ట్రంలో వైద్యుల పనితీరు అద్భుతంగా ఉందన్నారు. వైద్యారోగ్య రంగంలో దేశంలోనే తెలంగాణ అగ్రగామిగా నిలిచేలా కృషిచేసిన డాక్టర్లందరికీ.. వరల్డ్ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.

# హైదరాబాద్‌లో వందశాతం మురుగునీటి శుద్ధి







- రూ.3,866 కోట్లతో 31 మురుగునీటి శుద్ధి కేంద్రాల ఏర్పాటు
- కోకాపేట మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి కెటిఆర్

హైదరాబాద్,జూలై 1(తీన్మార్ న్యూస్) :

ఈ ఏడాది సెప్టెంబర్ నాటికి హైదరాబాద్‌లో వందశాతం సివరేజ్ ట్రీట్‌మెంట్ చేస్తామని మంత్రి కేటీఆర్ అన్నారు. మురుగునీటిని శుద్ధిచేసేలా ప్రణాళికలు రచిస్తున్నామని చెప్పారు. రూ.3,866 కోట్లతో 31 మురుగునీటి శుద్ధి కేంద్రాలు ఏర్పాటుచేస్తున్నామని చెప్పారు. రంగారెడ్డి జిల్లా కోకాపేటలో రూ.66.16 కోట్ల వ్యయంతో 15 ఎంఎల్డీల సామర్థ్యంతో నిర్మించిన మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్టీపీల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వాలని విజ్ఞప్తిచేస్తున్నామన్నారు. హైదరాబాద్‌లో మురుగునీటి శుద్ధి కోసం చేసిన ప్రణాళికలు అందుబాటులోకి వస్తున్నాయన్నారు. అందులో మొదటి ఎస్టీపీ ఇప్పుడు కోకాపేటలో ప్రారంభించినట్లు చెప్పారు. దేశంలోనే ముఖ్యమైన నగరాలు 40 శాతం కూడా శుద్ధి చేయడం లేదన్నారు. సెప్టెంబర్ నాటికి నగరంలో 100 శాతం మురుగు నీటి శుద్ధి చేయడం జరుగుతుందని వెల్లడించారు. ఎస్టీపీల నిర్మాణానికి కేంద్రాన్ని నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశామని తెలిపారు. 850 కోట్ల రూపాయల విలువైన ఉచిత నీటిని ఇప్పటి వరకు హైదరాబాద్ నగరంలో పంపిణీ చేసామని చెప్పుకొచ్చారు. నగరంలో ప్రతీ మురుగు నీటిని శుద్ధి చేస్తామని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. దేశంలోనే వందశాతం మురుగు శుద్ధి చేసే తొలి నగరంగా హైదరాబాద్‌ను నిలపాలన్న లక్ష్యంలో భాగంగా నూతన మురుగునీటి శుద్ధి కేంద్రం (ఎస్టీపీ) నిర్మాణ పనులు తుది దశకు చేరుకోగా, నిర్మాణ పనులు పూర్తయిన చోట ఒక్కొక్కటిగా అందుబాటులోకి తీసుకువస్తున్నారు. మూడు ప్యాకేజీల్లో రూ.3866.41 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న 31 ఎస్టీపీల పనుల్లో కోకాపేట ఎస్టీపీ నిర్మాణం పూర్తయింది. దీంతో దానిని అందుబాటులోకి తీసుకువచ్చారు. ఇక 7 ఎంఎల్‌డీ సామర్థ్యంతో నిర్మించిన దుర్గం చెరువు ఎస్టీపీ ట్రయల్ రన్ విజయవంతమయింది. ఎస్టీపీలలో తొలి ఫలితం కోకాపేట కావడం గమనార్హం. వచ్చే వారంలో దుర్గం చెరువు ఎస్టీపీని ప్రారంభించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. కాగా, వచ్చే సెప్టెంబరు నాటికల్లా 31 ఎస్టీపీలన్నీ అందుబాటులోకి వచ్చేలా అధికారులు పనులు వేగిరం చేశారు.రూ. 33.67 కోట్లతో 15 ఎంఎల్‌డీ సామర్థ్యంతో ఎస్‌బీఆర్ టెక్నాలజీతో ఈ కోకాపేట ఎస్టీపీ నిర్మాణం జరిగింది. 14 మీటర్ల పొడవు, 6 మీటర్ల వెడల్పుతో ఇంటరాప్షన్ అండ్ డైవర్షన్ పనులు చేపట్టారు. వట్టి నాగులపల్లి, తేజ్ నగర్, జర్నలిస్టు కాలనీ, గౌలిదొడ్డి, ఐఎస్‌బీ, ÷నాన్షియల్ డిస్టిక్ట్, ఐటీ కాంపెనీలు విప్రో, మైక్రోసాఫ్ట్ తదితర ప్రాం తాలలో మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కా రం లభించనుంది. కాగా, అధునాతన సీక్వెన్సింగ్ బ్యాచ్ రియాక్టర్ టెక్నాలజీతో కొత్త ఎస్టీపీల నిర్మాణాలు జరుగుతున్నాయి. మెట్రో నగరాల్లో స్థలాభావం ఉంటుంది. కాబట్టి ఎస్‌బీఆర్ టెక్నాలజీతో నిర్మాణం అనువుగా ఉంటుంది. వీటి వల్ల ఒకే ఛాంబర్లో ఐదు స్టేజీల మురుగునీటి శుద్ధి పక్రియ జరిగి, తకువ విస్తీర్ణంలో ఎకువ నీటిని శుద్ధి చే స్తాయి. దేశంలో వినియోగిస్తున్న వివిధ బయోలాజికల్ ట్రీట్‌మెం ట్ పద్ధతుల కం టే ఈ ఎస్‌బీఆర్ విధానానికి త కువ ఖర్చు అవడంతో పాటు మెరుగ్గా మురుగునీటి శుద్ధి జరుగుతుంది. ఇది తేలికైన విధానం.

# షర్మిలను నెత్తినెట్టుకుని ఊరేగాల్సిన ఖర్మ లేదు

- రాజశేఖర్ రెడ్డిని ఎత్తుకునే కాంగ్రెస్ తప్పు చేసింది
- మాజీ ఎంపి చింతామోహన్ సంచలన వ్యాఖ్యలు

తిరుపతి,జూలై1(తీన్మార్ న్యూస్) :

కాంగ్రెస్ పార్టీలోకి వైఎస్సార్టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల చేరుతారంటూ వస్తున్న వార్తపై తిరుపతి మాజీ ఎంపీ చింతామోహన్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అగ్ర నేతలు ఎవరూ కూడా షర్మిల కోసం ఇడుపులపాయకు రావటం లేదని తెలిపారు. ఈ ప్రచారం అంతా ఒట్టి అబద్ధమని స్పష్టం చేశారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డిని నెత్తిన పెట్టుకొని కాంగ్రెస్ తప్పు చేసిందని.. అదే పొరపాటు ఈసారి చేయదలచుకోవడం లేదన్నారు. కాసు బ్రహ్మానందం, కోట్ల విజయభాస్కర్ రెడ్డి, మర్రి చెన్నారెడ్డికి కూడా కూతుర్లు ఉన్నారని.. వారు వచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరొచ్చన్నారు. వారెంతో షర్మిల కూడా అంతే అని చెప్పుకొచ్చారు. షర్మిలను నెత్తిన పెట్టుకొని నాయకత్వాన్ని అప్పగించడం జరగదన్నారు. షర్మిల కోసం జరుగుతున్న ప్రచారం అంతా అబద్ధమే అని చింతామోహన్ మరోసారి తేల్చిచెప్పారు. గత కొద్ది రోజులుగా వైఎస్సార్టీపీని షర్మిల కాంగ్రెస్‌లో విలీనం చేయబోతున్నారనే వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. ఈ క్రమంలో కాంగ్రెస్ హైకమాండ్ నుంచి షర్మిలకు పిలుపు వచ్చిందని.. ముఖ్యనేతలతో భేటీ అవుతారనే ప్రచారం కూడా జరిగింది. ఇప్పటికే వైఎస్ షర్మిల కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌తో పలుమార్లు భేటీ అయ్యారు. డీకేతో భేటీ అయిన మరుసటి రోజే వైఎస్‌ఆర్టీపీని కాంగ్రెస్‌లో విలీనం చేసే అంశంపై కాంగ్రెస్ అధిష్ఠానం, షర్మిల మధ్య చర్చలు జరిగినట్లుగా వార్తలు గుప్పుమన్నాయి. ఏపీలో షర్మిల సేవలను వాడుకునేందుకు వీలుగా వైఎస్‌ఆర్టీపీని కాంగ్రెస్‌లో విలీనం చేయాలంటూ ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ ప్రతిపాదించారని వార్తలొచ్చాయి. అయితే విలీనం వార్తలను షర్మిల ఖండించారు. తన చివరి శ్వాస వరకూ తెలంగాణ బిడ్డగా.. తెలంగాణ కోసం పోరాడుతూనే ఉంటానన్నారు. ఊహాజనిత కథలు కల్పిస్తూ తనకు, తెలంగాణ ప్రజలకు మధ్య అగాథాన్ని సృష్టించే విఫలయత్నాలు జరుగుతున్నాయని షర్మిల ఆరోపించారు.

# పెళ్లిళ్ల విప్లవవీరుడు పవన్ కళ్యాణ్

- ఆయనో అసాంఘీక శక్తి అంటూ అంబటి విమర్శలు

గుంటూరు,జూలై1(తీన్మార్ న్యూస్) :

విజయం లేని, రాని రాజకీయ పార్టీ ఏదైనా ఉందంటే అది జనసేన అని మంత్రి అంబటి రాంబాబు చురకలంటించారు. రాజకీయాల్లో పవన్ కల్యాణ్ చీడ పురుగు అని విమర్శించారు. పవన్ కల్యాణ్ ఒక అసాంఘిక శక్తి అని.. వివాహ వ్యవస్థలో విప్లవం తీసుకొచ్చాడన్నారు. అసలు ఆయనలోనే తేడా ఉందని..పెళ్ళిళ్ళ విప్లవ వీరుడు అని పవన్‌ను అంబటి రాంబాబు విమర్శించారు. జనసేన వారాహి విజయయాత్ర పేరులో మాత్రమే విజయం ఉందన్నారు. ఉభయ గోదావరి జిల్లాల్లో మాత్రమే చంద్రబాబుకు జనసేనను వపన్ అమ్మాడా? అని ప్రశ్నించారు. ఉభయ గోదావరి జిల్లాల్లో పోటీ చేసే అధికారంలోకి వస్తారా..? అని ఎద్దేవా చేశారు. జగన్ పోవాలంటున్న పవన్ ఎవరు రావాలో చెప్పాలన్నారు. జగన్ పోతే సంక్షేమ పథకాలన్నీ పోతాయి కాబట్టి జగన్ పోవాలన్న వాడే పోవాలని అంబటి అన్నారు. చెప్పు తీసి చూపించడం పాలసీనా? లేదంటే సమస్యా? అని ప్రశ్నించారు. వైసీపీ నాయకుల్ని, కార్యకర్తల్ని తిట్టడం పాలసీనా..? అని నిలదీశారు. రష్యాతో ఉన్న సన్నిహిత సంబంధం దెబ్బతింటుంది అది చూసుకోవాలన్నారు. రాజకీయాలకు పనికిరాని వాడని.. మ్యాడ్ డాగ్.. పిచ్చికుక్క.. అంటూ పవన్‌ను అంబటి నోటికొచ్చినట్టు దూషించారు.

# 20నుంచి వర్షాకాల పార్లమెంట్

- ఆగస్ట్ 11 వరకు సమావేశాలు

న్యూఢిల్లీ,జూలై1(తీన్మార్ న్యూస్) :

పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ఈ నెల 20 నుంచి ప్రారంభమవుతాయని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషీ శనివారం ఓ ట్వీట్ ద్వారా తెలిపారు. జూలై 20వ తేదీ నుంచి ఆగస్టు 11వ తేదీ వరకు సమావేశాలు జరగనున్నాయని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషీ తన ట్వీట్‌లో తెలిపారు. పాత బిల్డింగ్‌లోనే వర్షాకాల సమావేశాలు జరగనున్నట్లు తెలుస్తోంది. కొత్త పార్లమెంట్ భవనంలో ఇంకా కొన్ని పనులు పెండింగ్‌లో ఉన్నట్లు సమాచారం ఉంది. అయితే సమావేశాలను సజావుగా సాగించేందుకు, ఫలప్రదమైన చర్చలను చేపట్టేందుకు విపక్షాలు కలిసి రావాలని ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. ఈ సమావేశాల్లో సత్ఫలితాలు ఇచ్చే చర్చలు జరగడానికి కృషి చేయాలని అన్ని పార్టీలను కోరారు. ఈ సమావేశాలు ఆగస్టు 11 వరకు జరుగుతాయని తెలిపారు. నూతన పార్లమెంటు భవనంలో జరిగే మొదటి సమావేశాలు ఇవే. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మే 28న నూతన పార్లమెంటు భవనాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ వర్షాకాల సమావేశాల్లో ఉమ్మడి పౌర స్మృతి బిల్లును ప్రవేశపెట్టే అవకాశం కనిపిస్తోంది. అదే విధంగా దేశ రాజధాని నగరం ఢిల్లీ ప్రభుత్వ సవరణ ఆర్డినెన్స్‌కు చట్ట రూపం ఇచ్చేందుకు ఓ బిల్లును ప్రవేశపెట్టవచ్చు. కేంద్ర మంత్రివర్గం బుధవారం ఆమోదించిన నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ బిల్లును కూడా ప్రవేశపెట్టే అవకాశం ఉంది. దాదాపు అన్ని రాజకీయ పార్టీలకు కొత్త పార్లమెంటు భవనంలో కార్యాలయాలను కేటాయించారు. ముఖ్యమైన డిపార్ట్‌మెంట్ల కార్యాలయాలను కూడా తరలిస్తున్నారు. ఈ ఏడాదికి చెందిన పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తేదీలను ఖరారు చేశారు.

# తక్షణం ప్రజల సమస్యల పరిష్కారం

- ఉచితంగా 11రకాల ధృవీకరణ పత్రాలు
- జగనన్న సురక్ష లక్ష్యం ఇదే: కలెక్టర్

విజయవాడ,జూలై1(తీన్మార్ న్యూస్) :

జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా 57వ డివిజన్ న్యూ రాజరాజేశ్వరి పేటలో నిర్వహించే శిభిరాన్ని శనివారం జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు, శాసనసభ్యులు మల్లాదివిష్ణువర్ధన్, మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుద్కర్‌లతో కలిసి జగనన్న సురక్ష శిభిరాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ గ్రామ వార్డు సచివాలయ పరిధిలోని వాలంటీర్లు సేకరించిన ప్రజా సమస్యలను ఈ శిభిరాల ద్వారా పరిష్కరిస్తున్నారని ప్రజలకు అవసరమైన జనన, మరణ, కుల, ఆదాయ, కుటుంభ వివాహ దృవీకరణ పత్రాలు, లావాదేవి మ్యుటేషన్లు, సిసిఆర్‌సి కార్డులు, మొబైల్‌కి ఆధార్ అనుసందానం, కొత్త రేషన్ కార్డు లేదా కార్డు విభజన, ప్రభుత్వ డేటాకు సంబంధించి కుటుంబ వివరాలు, వివరాలలో మార్పులు, చేర్పులు వంటి 11 రకాల దృవపత్రాలు ఉచితంగా అందజేస్తున్నారన్నారు. ప్రభుత్వం నిర్ధేశించిన రోజువారి సేవలలో ఉన్న అంశాలను కూడా పరిగణంలోకి తీసుకుంటున్నారన్నారు. మండల స్థాయి టీమ్‌లు సందర్శన రోజున హెల్ప్ డెస్క్‌లు కూడా ఏర్పాటు చేశామన్నారు. మహిళా పోలీస్ హెల్ప్ డెస్క్‌ను రిజిస్ట్రేషన్ డెస్క్‌ను సంక్షేమ మరియు విద్య సహాయకులు వెరిఫికేషన్ డెస్క్‌ను పంచాయతీ కార్యదర్శి లేదా గ్రామ రెవెన్యూ అధికారి నిర్వహిస్తున్నారని సర్వీస్ రిక్వస్ట్ డెస్క్‌ను డిజిటల్ సహాయకులు జెకెసి డెస్క్‌ను ఇతర సచివాలయ సిబ్బందితో నిర్వహిస్తున్నారన్నారు. 57వ డివిజన్‌లో ఏర్పాటు చేసిన శిభిరంలో 1,055 సర్టిఫికేట్లను పంపిణీ చేశారన్నారు. వాలంటీర్లు సేకరించిన సమస్యలతో పాటు తక్షణ పరిష్కారానికి శిభిరాలకు వచ్చి సమస్యను శిభిరాల వద్ద అధికారుల దృష్టికి తీసుకువచ్చిన వారి సమస్యలను కూడా అప్పటికప్పుడు పరిష్కారిస్తారన్నారు. నవరత్నాలలోని పథకాలు పెన్షన్లు వివిధ సంక్షేమ పథకాలు ఆధార్ మొబైల్ లీక్ బ్యాంకు ఖాతాలకు సంబంధించిన సమస్యలను పదర్శించేందుకు ఆధార్‌కు మొబైల్ లిక్ వంటి అవసరాలకు శిభిరాల వద్ద ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ కిట్ల ఏర్పాటు చేయడం వలన ఈ ప్రక్రియను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలు ప్రతీ ఒక్కరికి అందజేయడంలో అర్హత ఉన్నవారుకూడా కొన్ని సంకేతిక కారణాల వలన మరి ఏ ఇతర కారణాల వలన పథకం లబ్ది అందని వారిని గుర్తించి సచివాలయల వద్ద ఏర్పాటు చేసిన శిభిరాల వద్ద లబ్దిని అందజేయడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలు మున్సిపాలిటి పరిధిలో ప్రత్యేక క్యాంపులు నిర్వహించి అర్హులైన వారికి ఉచితంగా దృవ పత్రాలు అందజేస్తున్నారన్నారు. ప్లానింగ్‌బోర్డు వైస్ చైర్మన్ శాసనసభ్యులు మల్లాదివిష్ణువర్ధన్ మాట్లాడుతూ జగనన్న సురక్ష పథకం ద్వారా అధికారులు ప్రజా అవసరాలు తీర్చడానికి ప్రజలకు అందుబాటులోని సచివాలయాల వద్ద ఏర్పాటు చేసిన శిభిరాలు సేవలను సద్వినియోగం చేసుకుని సంక్షేమ పథకాల అమలులో సంకేతిక పరమైన ఇబ్బందులు కాని ఇతర కారణాల వలన లబ్ది చేకూరని వారు అదేవిధంగా సర్టిఫికేట్లు పొందటానికి ఈ శిభిరాలను ఉపయోగించుకోవాలని అన్నారు. అనంతరం శిభిరాల ద్వారా అందజేస్తున్న సర్టిఫికేట్లను జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు, శాసనసభ్యులు మల్లాదివిష్ణువర్ధన్, మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుద్కర్‌లు అందజేశారు. తూర్పు నియోజకవర్గ పరిధిలో 15,16, 20, వార్డు సచివాలయాల ఆవరణలో ఏర్పాటు చేసిన శిభిరాన్ని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు పర్యవేశించి శిభిరంలో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బందిని పలు అంశాలపై ఆరా తీశారు. గత 24వ తేది నుండి ఇంటింట సేకరిస్తున్న సమస్యలపై తీసుకున్న చర్యలు వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. సచివాలయాల పరిధిలో 167 సర్టిఫికేట్లకు ధరఖాస్తులు సేకరించడం అయిందని నేడు 84 సర్టిఫికేట్లను సంబంధించిన ధరఖాస్తు దారులకు అందజేయడం జరిగిందని సిబ్బంది కలెక్టర్ డిల్లీరావుకు వివరించారు.కార్యక్రమంలో గ్రామవార్డు సచివాలయ ప్రత్యేక అధికారి కె. అనురాధ, డిప్యూటి మేయర్ అవుతు శ్రీ శైలజారెడ్డి, తహాశీల్దార్ మాధురి ఉన్నారు.

# మూసీపై 55 కి.మీ. స్కైవే నిర్మాణం

- శంషాబాద్ నుంచి నాగోల్ వరకు రహదారి
- 15వేల కోట్ల ఖర్చుతో నిర్మాణం పనులు

హైదరాబాద్,జూలై1(తీన్మార్ న్యూస్):

దేశంలో ఏ నగరానికి లేని ప్రత్యేకత హైదరాబాద్‌కు ఉందని మంత్రి కేటీఆర్ అన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు హైదరాబాద్‌కు మణిహారంలా ఉన్నదని వెల్లడించారు. హైదరాబాద్ నార్సింగి వద్ద ఓఆర్ఆర్‌పై నిర్మించిన ఇంటర్ చేంజ్‌ను మంత్రి సబితా ఇంద్రారెడ్డితో కలిసి మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. నార్సింగి వద్ద రూ.29.50 కోట్లతో ఇంటర్ చేంజ్ నిర్మించామని, ఓఆర్ఆర్‌పై ఇది 20వ ఇంటర్ చేంజ్ అన్నారు. త్వరలో మరొకటి అందుబాటులోకి వస్తుందన్నారు. ఔటర్‌పై స్పీడ్ లిమిట్‌ను 120 కిలోమీటర్లకు పెంచామని చెప్పారు. మూసీ నదిపై 14 బ్రిడ్జిల నిర్మాణాలకు అనుమతు లిచ్చామని మంత్రి కేటీఆర్ తెలిపారు. త్వరలోనే వాటికి శంకుస్థాపన చేయనున్నామని, ఐదు టెండర్ల దశలో ఉన్నాయని చెప్పారు. శంషాబాద్ నుంచి నాగోల్ వరకు 55 కిలోమీటర్ల మేర మూసీపై ఎక్స్‌ప్రెస్ వే నిర్మిస్తా మన్నారు. దానికి రూ.15 వేల కోట్ల వరకు ఖర్చవనుందని చెప్పారు. మూసీ నదిపై స్కైవే నిర్మిస్తా మని తెలిపారు. కరోనా వల్ల మూసీ సుందరీకరణను అనుకున్నంత వేగంగా చేయలేకపోయామని వెల్లడించారు. రెండున్నరేండ్లలో శంషాబాద్ ఎయిర్‌పోర్టు మెట్రోను పూర్తిచేస్తామని వెల్లడించారు. బీహెచ్‌ఈఎల్ నుంచి కందుకూరు ఫార్మాసిటీ వరకు మెట్రో రైలు నిర్మాణానికి ప్రణాళికలు రూపొందిస్తు న్నామని చెప్పారు. దేశంలోని ఏ మెట్రో నగరానికి లేని ప్రత్యేకత సెప్టెంబర్ 2 నాటికి హైదరాబాద్‌కు రాబోతున్నదని వెల్లడించారు. అందులో మొదటి ఫలితాలు నేడు అందుతున్నాయని చెప్పారు. నగరంలో 100 శాతం మురుగునీటి శుద్ధి చేయబోతున్నామని తెలిపారు. మురుగునీటి శుద్ధి కోసం దాదాపు రూ.3,866 ఖర్చుతో కొత్తగా 31 మురుగునీటి శుద్ధి ప్లాంట్‌ల (ఎస్టీపీ) నిర్మాణానికి శ్రీకారం చుట్టామని, అందులో మొదటిది నేడు కోకాపేటలో ప్రారంభిస్తున్నామని చెప్పారు. హైదరాబాద్ విశ్వనగరంగా ఎదగలన్న ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశయం నెరవేరుతుందని తెలిపారు. హైదరాబాద్ అభివృద్ధికి సహకరించాలని కేంద్రాన్ని కోరినా స్పందిం చడం లేదని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మెహిదీపట్నంలో స్కైవాక్ కోసం రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ని అడిగామని చెప్పారు. కొత్త లింక్ రోడ్లకు సహకరించాలని అడిగామని, జూబ్లీ బస్టాండ్ వరకు స్కైవాక్ కోసం భూములు కేటాయించాలని కోరామన్నారు. భూమికి బదులు భూమి ఇస్తామన్నప్పటికీ కేంద్రం నుంచి స్పందన లేదని వెల్లడించారు. హైదరాబాద్ అభివృద్ధికి నిర్విరామంగా కృషి చేస్తున్నామని తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో సైకిల్‌ట్రాక్ ఏర్పాటు చేస్తున్నామని, ఆగస్టులో ప్రారంభిస్తామని మంత్రి కేటీఆర్ చెప్పారు.

# చంద్రగిరి నియోజకవర్గంలో టిడిపి ఓట్ల తొలగింపు

- ఆర్డీవోకు ఫిర్యాదు చేసిన టిడిపి ఇన్‌ఛార్జ్ పులిపర్తి

తిరుపతి,జూలై1(తీన్మార్ న్యూస్):

చంద్రగిరి నియోజకవర్గంలో భారీగా టీడీపీ సానుభూతి పరుల ఓట్లను తొలగించడమే కాకుండా దొంగ ఓట్లను చేర్చారని తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పులివర్తి నాని తీవ్ర ఆరోపణలు చేశారు. బోగస్ ఓట్లపై తిరుపతి ఆర్డీఓను కలిసి ఫిర్యాదు చేశారు. చంద్రగిరి నియోజకవర్గం నుంచే ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మళ్లీ దొంగ ఓటర్ల పక్రియ ప్రారంభించారని.. స్వయంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తన కార్యాలయంలో దొంగ ఓటర్లను నమోదు చేయిస్తున్నారని ఆరోపించారు. కోవిడ్ సమయంలో ఎవ్వరిని బయటకు రానివ్వకుండా ఎమ్మెల్యే పిఆర్వో భాస్కర్ నాయుడు ఈ తతంగాన్ని నడిపించారని.. భాస్కర్ నాయుడు పై ఎసిబి కేసులు ఉన్నా పిఆర్వో గా నియమించుకుని కుట్రలు పన్నారని పులివర్తి నాని ఆరోపించారు. బిసి, ఎస్సీల ఓటర్లు అత్యధికం ఉన్న పోలింగ్ బూత్‌లను గందరగోళం చేశారన్నారు. మా సొంత ఊరిలో ఉన్న బూతును తీసుకెళ్లి 4కిలోమీటర్ల అవతల ఉన్న వడ్డేపల్లిలో కలిపేశారని .. అలా నియోజకవర్గంలో టీడీపీ సానుభూతి పరులు ఎక్కువగా ఉన్నా బూతులన్నింటిని మార్చేశారని ఆరోపించారు. డోర్ నెంబర్ లేని ఇళ్లలో భారీగా దొంగ ఓట్లు చేర్చారు .. ఓటరు నెంబర్ ఒకటే ఉన్నా ఇంటి పేర్లు, తండ్రి పేర్లు మార్చి తిరుపతి ఓటర్లను చంద్రగిరిలో భారీగా చేర్చారని ఆరోపించారు. ఇలాంటి ఓట్లు 9వేలు ఆధారాల పాటుతో దొరికాయన్నారు. ఎమ్మార్వో కార్యాలయంలోని కంప్యూటర్ కు ఉన్న పాస్వర్డ్ తో ఎమ్మెల్యే కార్యాలయం నుంచి ఓట్లు తొలగించారని టీడీపీ నేత ఆరోపిస్తున్నారు. ఉదాహరణకు బూత్ నెం. 116లో 1160ఓట్లు ఉంటే టిడిపి సానుభూతి పరులైన 335మంది ఓట్లు తొలగించారని తెలిపారు. అగరాల పంచాయితీలో 832ఓట్లు ఉంటే 312 ఓట్లు డిలీట్ చేశారని తెలిపారు. ఏజీ ప్లలెలో బూత్ నెం 122లో 873 ఓట్లు ఉంటే 591 టీడీపీ సానుభూతి పరుల ఓట్లు తొలగించేశారని ఆర్డీవోకు వివరించారు. చివరకు రామిరెడ్డిపల్లిలో వైసీపీ అసమ్మతి నేత కుటుంబ సభ్యుల ఓట్లు కూడా తీసేశారని మండిపడ్డారు. ఇలా 85శాతం టిడిపి సానుభూతి పరులు ఓట్లు గల్లంతు చేశారు.. మొత్తం 18వేల మంది ఓట్లు తొలగిస్తే అందులో 15వేల ఓట్లు టిడిపి సానుభూతి పరులవే ఉన్నాయన్నారు. ఇక డబుల్, త్రిబుల్ ఎంట్రీ ఓట్లు 9 నుంచి 15వేలు ఉన్నాయి. ఓటరు లిస్టులో పేరు తొలగిస్తే ప్రజలను చంపినట్లే కాదా..? ఇది న్యాయమేనా..? అని ప్రశ్నించారు. ప్రజలను చంపి గెలవాలనుకుంటే నియోజకవర్గ ప్రజలే తగిన గుణపాఠం చెపుతారని హెచ్చరించారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఏవిధంగా చేస్తున్నారో ప్రజలు గమనిస్తున్నారని.. ఓటర్ జాబితా అక్రమాలకు సహకరిస్తున్న అధికారులను సస్పెండ్ చేసే వరకు పోరాడుతానని ప్రకటించారు. ఇప్పటికే కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘానికి, కలెక్టర్, ఆర్డీవో ఫిర్యాదు చేశానని.. స్పందించకపోతే సుప్రీంకోర్టు వరకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. దొంగ ఓట్లతో గందరగోళం సృష్టించినా చంద్రగిరి కోటపై టిడిపి జెండానే ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు.

# అసభ్యంగా పవన్ కళ్యాణ్ ప్రసంగాలు

**రాజకీయాలకు పనికిరాడని తేలింది**
**కులాలు రెచ్చగగొట్టేలా ప్రసంగ పాఠాలు**
**మండిపడ్డ వైసిపి నేతలు**

భీమవరం,జూలై1(తీన్మార్ న్యూస్) :

భీమవరంలో పవన్ కల్యాణ్ చేసిన విమర్శలపై వైఎస్‌ఆర్‌సీపీ నేతలు ఘాటు విమర్శలతో విరుచుకుపడ్డారు. పవన్ చాలా అసభ్యంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఆయన ఎమ్మెల్యేగా గెలవడానికి కూడా అనర్హుడన్నారు. పాలిటిక్స్‌కు పవన్ పనికిరాడని వారు మండిపడ్డారు. భీమవరంలో పవన్ ఒక వీధి రౌడీలా మాట్లాడారన్నారు. పిచ్చి కుక్కలా స్వైర విహారం చేశారని మండిడ్డారు. నా కొడకల్లారా అనే పదాన్ని ఉపయోగించిన వ్యక్తి పవన్ కల్యాణ్ అన్నారు. పవన్ కులాలను రెచ్చగొడుతున్నారని గ్రంధి శ్రీనివాస్ విమర్శించారు. కాపులందరినీ టీడీపీ అధినేత చంద్రబాబు చంకనెక్కించాలని చూస్తున్నారని అన్నారు. చంద్రబాబు సీఎం కావాలనేదే పవన్ లక్ష్యమని, పెత్తందార్ల పల్లకిని పవన్ మోస్తున్నారని చెప్పారు. భీమవరం సభపై సస్పెన్స్ క్రియేట్ చేసిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తన ప్రసంగాన్ని తుస్సుమనిపించారని భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ వ్యాఖ్యానించారు.

# అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు

- జగనన్న సురక్ష లక్ష్యం ఇదే: జెసి

విజయవాడ,జూలై1(తీన్మార్ న్యూస్) :

సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.సంపత్ కుమార్ అన్నారు.ఇబ్రహీంపట్నం మండలం తుమ్మలపాలెం గ్రామ సచివాలయం వద్ద శనివారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమ క్యాంప్ లో జాయింట్ కలెక్టర్ డా. పి సంపత్ కుమార్, ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న పాల్గొన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతీ ఒక్కరికి అందాలనదే ప్రభుత్వ ఉద్దేశం అన్నారు. అర్హత ఉండి వివిధ కారణాలతో లబ్ది చేకూరని వారు జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా నిర్వహించే క్యాంపులలో వారికి అవసరమైన దృవ పత్రాలను పొందవచ్చునన్నారు. ప్రజలకు అవసరమైన జనన, మరణ, కుల, ఆదాయ, కుటుంభ వివాహ దృవీకరణ పత్రాలు, సిసిఆర్‌సి కార్డులు, మొబైల్‌కి ఆధార్ అనుసందానం, కొత్త రేషన్ కార్డు లేదా కార్డు విభజన, ప్రభుత్వ డేటాకు సంబంధించి కుటుంబ వివరాలు, వివరాలలో మార్పులు, చేర్పులు వంటి 11 రకాల దృవపత్రాలు ఉచితంగా అందజేస్తున్నారన్నారు. జూలై 24వ తేదీ నుండి వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు ప్రతీ ఇంటిని సందర్శించి అర్హత ఉన్నప్పటికి లబ్ది పొందని వారిని గుర్తించి, వారి సమస్యలను పరిష్కారానికి కావాల్సిన పత్రాలను సేకరించడం జరిగిందన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో నిర్వహించే క్యాంపుల ద్వారా ప్రజలు తమ సమస్యలను తెలిపి పరిష్కరించుకోవచ్చునన్నారు. తుమ్మలపాలెం గ్రామంలో నివాసం ఉంటున్న 926 కుటుంబాలకు సంబంధించి సర్వే పూర్తి చేయడం జరిగిందని వీరిలో సమస్యలు ఉన్న 244 మందిని గుర్తించి టోకెన్‌లు జారీ చేయడం జరిగిందన్నారు. నేటి కార్యక్రమంలో 78 వివిధ రకాల సర్టిఫికేట్లను జారీ చేశామని జాయింట్ కలెక్టర్ అన్నారు.ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న మాట్లాడుతూ నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకం ద్వారా లబ్ధి పొందిన గుంటుపల్లి, తుమ్మలపాలెం మరియు జూపూడి గ్రామ ప్రజలు ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారమైందని, నాలుగైదు రోజుల్లో పనులు ప్రారంభమవుతాయని అన్నారు. కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి కె. శ్రీనివాస్, తుమ్మలపాలెం గ్రామ సర్పంచ్ బొమ్ము వెంకట రమణ, గ్రామ పార్టీ కన్వీనర్ చిట్టి బాబు, తహాశీల్దార్ శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంద్రకీలాద్రిపై శాకంబరి ఉత్సవాలు

విజయవాడ,జూలై1(తీన్మార్ న్యూస్) :

ఇంద్రకీలాద్రిపై శాకంబరి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. శనివారం నుంచి మూడు రోజుల పాటు ఈ ఉత్సవాలు జరగనున్నాయి. దీనిలో భాగంగా తొలి రోజు అమ్మవారి ఆలయాన్ని కూరగాయలు, పండ్లతో అలంకరించారు. దర్శనానికి వచ్చే దుర్గమ్మ భక్తులకు ఉత్సవాలు జరిగే మూడు రోజుల పాటు కదంబం ప్రసాదం పంపిణీ చేయనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. దుర్గమ్మను దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివస్తున్నారు. దర్శనానికి వచ్చే భక్తులకు.. అమ్మవారికి అలంకరించిన కూరగాయలతో కదంబం ప్రసాదం ఉత్సవాలు జరిగే మూడు రోజుల పాటు పంపిణీ చేయనున్నారు.

# గన్నవరంలో దిగనున్న రాహుల్

**ఖమ్మం సభకు ప్రత్యేక హెలికాప్టర్‌లో రాక**

విజయవాడ,జూలై1(తీన్మార్ న్యూస్) :

ఖమ్మం సభకోసం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విజయవాడలో దిగి హెలికాప్టర్‌లో ఖమ్మం వెళ్లనున్నారు. సీనియర్ నేత మల్లు భట్టివిక్రమార్క పాదయాత్ర ఆదివారం ఖమ్మంలో ముగియనుంది. పాదయాత్ర ముగింపును పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభను నిర్వహిస్తోంది. భారీ బహిరంగ సభకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వస్తున్నారు.విజయవాడ గన్నవరం ఎయిర్ పోర్టుకు సాయంత్రం ప్రత్యేక విమానంలో రాహుల్ చేరుకుంటారు. అనంతరం అక్కడి నుంచి హెలికాప్టర్‌లో ఆయన ఖమ్మంకు బయల్దేరుతారు. ఈ సభలో భట్టిని రాహుల్ గాంధీ సత్కరించనున్నారు. ఇదే సభలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ లో చేరనున్నారు. సభ అనంతరం రాహుల్ గాంధీ హెలికాప్టర్‌లో గన్నవరంకు వెళ్లి... అక్కడి నుంచి విమానంలో ఢిల్లీకి తిరుగుపయనం కానున్నారు.

# విద్యార్థులకు మెట్రో గుడ్ న్యూస్

- అందుబాటులోకి స్టూడెంట్ బస్ పాస్

హైదరాబాద్,జూలై1(తీన్మార్ న్యూస్) :

విద్యార్థులకు హైదరాబాద్ మెట్రో గుడ్‌న్యూస్ చెప్పింది. వేసవి సెలవుల అనంతరం విద్యాసంస్థలు పునః ప్రారంభంకావడంతో విద్యార్థుల కోసం కొత్తగా స్టూడెంట్ పాస్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ పాస్ సహాయంతో విద్యార్థులు కేవలం 20 ట్రిప్పుల ఛార్జితోనే 30 ట్రిప్పులు ప్రయాణించవచ్చని పేర్కొంది. స్టూడెంట్ పాస్ స్మార్ట్ కార్డు రూపంలోనే అందుబాటులో ఉండనుంది. ఈ పాస్ సహాయంతో నెల రోజుల్లో 30 రైడ్‌లు చుట్టేయవచ్చు. ఈ పాస్‌ను 9 నెలల వ్యాలిడిటీతో ఇవ్వనున్నారు. అంటే ఈ ఏడాది జూలై 1 నుంచి 2024 మార్చి 31వ తేదీ వరకు ఈ పాస్ అందుబాటులో ఉండనుంది. ఈ మేరకు వివరాలను హైదరాబాద్ మెట్రో రైలు లిమిటెడ్ ట్విట్టర్‌లో వెల్లడించింది. జేఎన్‌టీయూ, ఎస్ఆర్‌నగర్, అమీర్‌పేట, విక్టోరియా మెమోరియల్, దిల్‌సుఖ్ నగర్ స్టేషన్లలో కాలేజీ ఐడీ కార్డు చూపించి ఈ మెట్రో పాస్‌ను పొందవచ్చు.

# ధోనీ మాస్టర్ మైండ్

● వెంకటేశ్ అయ్యర్ ప్రశంసలు

**ముంబై,జూలై1(తీన్మార్ న్యూస్) :**

టీమిండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనిపై వెంకటేశ్ అయ్యర్ తాజాగా ప్రశంసలు కురిపించాడు. కెప్టెన్‌గా ధోనీ మాస్టర్ మైండ్‌ను అర్థం చేసుకోవడం ఎవరికీ సాధ్యం కాదని అభిప్రాయ పడ్డాడు. ఈ క్రమంలోనే కెప్టెన్ కూల్ ఎ÷-లానింగ్‌ను చూసి షాక్‌కు గురైన ఓ సందర్భాన్ని మీడియాతో పంచుకున్నాడు. ఐపీఎల్ సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ తరపున చెన్నైతో జరిగిన మ్యాచ్‌లో జరిగిన ఆసక్తికరమైన సంఘటనను గుర్తు చేసుకున్నాడు. చెన్నైతో జరిగిన మ్యాచ్‌లో కోల్‌కతా తరపున నేను, ఇంకో బ్యాటర్ ఇద్దరం క్రీజులో ఉన్నాం. ఆ టైమ్‌లో నేను నాన్ స్ట్రయికంగ్‌లో ఉన్నా అప్పుడు స్ట్రైకకోసం షార్ట్ థర్డ్ మ్యాన్, కవర్స్ వద్ద ఒక్కొక్కరినీ ఉంచాడు. బౌలర్ బాల్ వేసేందుకు రెడీ అవుతుండగా ధోనీ మళ్లీ ఫీల్డింగ్‌లో మార్పులు చేశాడు. మరో ఫీల్డర్‌ను పిలిచి వేరే ఒక ప్లేస్‌లో ఉంచాడు. అది చూసి ఆశ్చర్యపోయా. అక్కడ ఎవరైనా ఫీల్డర్‌ను పెడతారా అని అనుకున్నా. కానీ తర్వాత వేసిన బంతిలోనే మా బ్యాటర్ ఔటయ్యాడు. ధోనీ ఎక్కడైతే ఫీల్డర్‌ను పెట్టాడో అక్కడికే క్యాచ్ ఇచ్చి పెవిలియన్‌కు చేరాడు. అలా ఎలా జరిగిందో అర్థం కాలేదన్నారు. ఓ మూడు నాలుగు బంతుల తర్వాత ఔటయి ఉండొచ్చు కదా.. తర్వాత బాల్‌కే ఎలా జరిగిందో కాక ఆశ్చర్యపోయానని వెంకటేశ్ అయ్యర్ తెలిపాడు. ధోనీ మాస్టర్ మైండ్ పవర్ ఇదేనని తర్వాత అనుకున్నా అంటూ అప్పటి సంఘటనను గుర్తు చేసుకున్నాడు.










# క్రికెట్ లీడింగ్ స్పాన్సర్‌గా డ్రీమ్ 11

**న్యూఢిల్లీ,జూలై1(తీన్మార్ న్యూస్) :**

ఫాంటసీ గేమింగ్ కంపెనీ డ్రీమ్11 భారతీయ క్రికెట్ జట్టుకు రానున్న మూడేళ్ల పాటు లీడింగ్ స్పాన్సర్‌గా వ్యవహరించనున్నది. బీసీసీఐ తాజాగా దీనిపై ప్రకటన చేసింది. వెస్టిండీస్‌తో జరిగే సిరీస్ నుంచి భారతీయ క్రికెటర్ల జెర్సీలపై డ్రీమ్11 లోగో ఉండనున్నది. ఐసీసీ వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ 2023-25లో భాగంగా ఇండియా తన తొలి టెస్టు సిరీస్‌ను ఆడనున్న విషయం తెలిసిందే. అయితే డ్రీమ్11తో జరిగిన ÷నాన్షియల్ ఒప్పందం గురించి బీసీసీఐ పూర్తి వివరాలను వెల్లడించలేదు. బైజూస్ స్థానంలో డ్రీమ్11 స్పాన్సర్ చేయనున్నది. బీసీసీఐ అధ్యక్షుడు రోజర్ బెన్నీ.. డ్రీమ్11కు కంగ్రాట్స్ తెలిపారు. గతంలో అఫిషియల్ స్పాన్సర్‌గా ఉన్న డ్రీమ్11 ఇప్పుడు లీడింగ్ స్పాన్సర్‌గా మారింది. ఇటీవల కిట్ స్పాన్సర్‌గా అడిడాస్ కంపెనీ ఒప్పందం కుదుర్చుకున్న విషయం తెలిసిందే. మార్చి 2028 వరకు ఆ డీల్ ఉంటుంది.

# ఆసియా పురుషుల కబడ్డీలో అదుర్స్



**ఎదురు లేదని మరోసారి నిరూపించిన భారత**

**ఎనిమిదోసారి చాంపియనగా రికార్డు**

**న్యూఢిల్లీ,జూలై1(తీన్మార్ న్యూస్) :**

ఆసియా పురుషుల కబడ్డీలో తమకు ఎదురు లేదని భారత మరోసారి నిరూపించింది. ఎనిమిదోసారి చాంపియనగా నిలిచి ఔరా అనిపించింది. హోరాహోరీగా జరిగిన ఆసియా చాంపియనషి?ప ÷నైల్లో టీమిండియా 42-32 స్కోరుతో ఇరానను చిత్తు చేసి టైటిల్ నిలబెట్టుకుంది. మ్యాచను ఇరాన దూకుడుగా ఆరంభించినా భారత సమర్థంగా అడ్డుకుంది. కెప్టెన పవన శెహ్రావత రెండు టచ పాయింట్లు తేవడంతో ఇరాన ఆలౌట్‌కాగా..భారత 10-4 ఆధిక్యంలో నిలిచింది. ప్రత్యర్థిపై పదేపదే ఒత్తిడి తెచ్చిన మనోళ్లు ఇంకోసారి ఇరానను ఆలౌట్ చేశారు. ప్రథమార్ధానికి భారత 23-11తో పటిష్టస్థితిలో నిలిచింది. ఈ దశలో ఇరాన ఆల్‌రౌండర్ మహ్మద్ రెజా జట్టును ఆధిక్యంలోకి తీసుకొచ్చేందుకు తీవ్రంగా శ్రమించినా ఫలితంలేకపోగా..ఆ జట్టు మళ్లీ ఆలౌట్ అయి 14-33తో వెనుకంజలో నిలిచింది. ఆపై ఇరాన పుంజుకున్నా.. భారత తన ఆధిక్యాన్ని చివరకంటా నిలబెట్టుకొని విజయ కేతనం ఎగుర వేసింది. 2017లో జరిగిన ఆసియా చాంపియనషిప్ తుదిపోరులో పాకిస్థానను ఓడించి భారత టైటిల్ అందుకుంది.



# పారిస్ ఒలంపిక్స్‌కు సింధు ప్లాన్

**కోచ్ నియామకం కోసం సాయ్‌కు లేఖ**

**న్యూఢిల్లీ,జూలై1(తీన్మార్ న్యూస్) :**

వచ్చే ఏడాది పారిస్ ఒలింపిక్స్‌లో స్వర్ణం సాధించాలన్న పట్టుదలతో ఉన్న భారత బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు అందుకు ప్రణాళికలను సిద్ధం చేసుకొంటోంది. ఇందులో భాగంగా అత్యుత్తమ కోచ్ వద్ద శిక్షణ పొందాలని యోచిస్తోంది. మలేసియాకు చెందిన ప్రముఖ కోచ్, ఆల్ ఇంగ్లండ్ ఓపెన్ మాజీ చాంపియన్ మహ్మద్ హాఫీజ్ షహీమ్ కోచ్‌గా కావాలని భారత క్రీడా ప్రాధికార సంస్థ (సాయ్)కు సింధు లేఖ రాసింది. టా÷-గ్గ÷ట్ ఒలింపిక్ పోడియం స్కీమ్ (టాప్స్)లో భాగంగా తనకు శిక్షకుడిగా హాఫీజ్‌ను కేటాయించాలని ఆ లేఖలో కోరింది. సింధు విన్నపానికి 'సాయ్' కూడా గ్రీన్‌సిగ్నల్ ఇచ్చే అవకాశముంది. కొరియా కోచ్ పార్క్ టే సంగ్ ఆధ్వర్యంలో సన్నద్ధమై టోక్యో ఒలింపిక్స్‌లో కాంస్యం నెగ్గిన సింధు.. ప్రస్తుతం 'సాయ్' కోచ్ విధి చౌదరి వద్ద శిక్షణ తీసుకుంటోంది.

PRINTED BY **S.S PRINTING PRESS,** PUBLISHED BY **REDDY SHEKAR** ON BEHALF OF **S.S PRINTING PRESS** OWNED BY MD.ALI, PRINTED AT **S.S PRINTING PRESS** H. No 7-127, MAIN ROAD MULUGU, OPP: RTC BUS STAND, MULUGU MANDAL, MULUGU DISTRICT, PUBLISHED AT H. No 3-184 VENKATAPUR, VENKATAPUR MANDAL, MULUGU District, 506352,TELANGANA. EDITOR **REDDY SHEKAR**, TITLE CODE : **TELTEL 02048**, Ph No. 9966847463. EMAIL : TEENMAARDESK@GMAIL.COM